RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH


www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ  సంపుటి : 13  సంచిక : 194  శుక్రవారం, నవంబర్ 21 2025,  పేజీలు - 8  వెల : 3/-




# మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు

- ప్రభుత్వానికి డెడికేటెడ్ కమిషన్ నివేదిక
**50 శాతం మించకుండా తాజాగా రిజర్వేషన్లు సిఫారసు చేసిన డెడికేటెడ్ కమిషన్**
- పంచాయతీలు, వార్డుల వారీగా ఎస్సీ, ఎస్టీ, రిజర్వేషన్ల శాతం సిఫారసు చేసిన కమిషన్
- డిసెంబరులో పంచాయతీ ఎన్నికలు!




హైదరాబాద్ : తెలంగాణలో పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిషన్ ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. డెడికేషన్ కమిషన్ బూసాని వెంకటేశ్వరరావు ఇవాళ సీఎస్ రామకృష్ణరావుకు నివేదిక సమర్పించారు. రిజర్వేషన్లు 50 శాతం మించకుండా కమిషన్ తాజాగా రిజర్వేషన్లను సిఫార్సు చేసింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం కోర్టులో ఉన్నందున పాత రిజర్వేషన్ల పద్ధతిలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరపాలని ఈనెల 17న నిర్ణయించిన కేబినెట్ దానికి అనుగుణంగా సిఫార్సు చేయాలని డెడికేటెడ్ కమిషన్‌ను కోరింది.డిసెంబరు 16 వరకు పంచాయతీల ఎన్నికలు పూర్తి! : మూడు రోజులుగా కసరత్తు చేసిన డెడికేటెట్ కమిషన్ నివేదికను సమర్పించింది. డెడికేటెడ్ కమిషన్ సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించిన తర్వాత దాని ఆధారంగా పంచాయతీ రాజ్ శాఖ కొత్త రిజర్వేషన్లు ఖరారు చేయనుంది. ఈ నెల 24న హైకోర్టులో విచారణ సమయానికి రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రభుత్వం కొత్త రిజర్వేషన్ల జాబితా ఇస్తే ఈనెల 24 లేదా 25న షెడ్యూలు ప్రకటించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రణాళికలు సిద్ధం చేసింది. మూడు విడతల్లో డిసెంబరు 16 వరకు పంచాయతీల ఎన్నికలు పూర్తి చేయాలని ఎస్ఈసీ భావిస్తోంది.

## మావోయిస్టులు హింసా మార్గాన్ని

# వదిలేస్తున్నారు



ఛత్తీస్‌గఢ్ : దేశవ్యాప్తంగా మావోయిస్టులు హింసా మార్గాన్ని వదిలి ప్రధాన స్రవంతిలోకి వస్తున్నారని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారకు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పని చేస్తూ వామపక్ష తీవ్రవాదం నిర్మూలనను సాధ్యం చేస్తున్నాయని చెప్పారు. ఛత్తీస్‌గఢ్‌లోని అంబికాపుర్‌లో "జన్‌జాతీయ గౌరవ్ దివస్" కార్యక్రమంలో రాష్ట్రపతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఛత్తీస్‌గఢ్ గవర్నర్ రామెన్ డేకా, ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ సైతం పాల్గొన్నారు.మావోయిస్టులు కార్యకలపాలు తగ్గుముఖం పట్టాయి: ముర్ముకార్యక్రమంలో భాగంగా మాట్లాడిన ద్రౌపదీ ముర్ము, దేశవ్యాప్తంగా మావోయిస్టు కార్యకలాపాలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో కృషి చేస్తున్న నేపథ్యంలో వామపక్ష తీవ్ర వాద నిర్మూలన త్వరలోనే సాధ్యమవుతుందనే నమ్మకం వ్యక్తం చేశారు. హింస మార్గాన్ని వీడి ప్రధాన స్రవంతిలోకి వస్తున్న నక్సలైట్లు అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారని పేర్కొన్నారు.దేశ అభివృద్ధిలో పోషిస్తున్న పాత్రను!అంబికాపుర్‌లోని సురగుజా జిల్లా ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన జన్?జాతీయ గౌరవ్ దివస్ వేడుకలో ఛత్తీస్‌గఢ్ గవర్నర్ రామెన్ డేకా, ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ కూడా హాజరయ్యారు. గిరిజన మహానాయకుడు బిర్సా ముండా జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా జరుపుకునే ఆ వేడుకలో రాష్ట్రపతి గిరిజన సమాజానికి ప్రాధాన్యం, వారు దేశ అభివృద్ధిలో పోషిస్తున్న పాత్రను వివరించారు.సమగ్ర వికాసానికి వారి సహకారం అత్యంత కీలకం!గిరిజన సమాజాలు ఇతర సామాజిక వర్గాల సాగాలని రాష్ట్రపతి ముర్ము ఆకాంక్షించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యమయ్యే కొద్దీ వారి జీవన ప్రమా ణాలు మెరుగుపడతాయని అభిప్రాయపడ్డారు. దేశ సమగ్ర వికాసానికి వారి సహకారం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన బస్తర్ ఒలింపిక్స్‌లో లక్షా అరవై అయిదు వేల మందికి పైగా పాల్గొనడం విషయంలో తాను సంతోషకరంగా భావిస్తున్నానని ముర్ము అన్నారు.

## ఫార్ములా ఈ-కార్ రేసింగ్

# కేసులో కేటీఆర్

## - పై విచారణకు గవర్నర్ అనుమతి



హైదరాబాద్ :ఈ- కార్ రేసింగ్ కేసులో కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతిలిచ్చారు. ఆయనను ఏసీబీ విచారించేందుకు అనుమతులు మంజూరు చేశారు. ఇప్పటికే ఫార్ములా ఈ-కార్ రేసింగ్‌లో 4 సార్లు ఏసీబీ విచారణకు కేటీఆర్ హాజరయ్యారు. రూ.54.88 కోట్ల నిధుల దుర్వినియోగం కేసులో ఏసీబీ ఈ విచారణ జరుపుతోంది. ఈ కేసులో కేటీఆర్ పాత్రపై సాక్ష్యాలు ఉన్నాయంటూ ప్రాసిక్యూషన్‌కు అనుమతి ఇవ్వలాంటూ గవర్నర్‌ను ఏసీబీ అనుమతి కోరింది. ఈ మేరకు గతంలోనే ఏసీబీ లేఖ రాసింది. దానిని పరిశీలించిన గవర్నర్ తాజాగా కేటీఆర్ విచారణకు అనుమతి జారీ చేశారు. ఈ-కార్ రేసింగ్ కేసులో ఏసీబీ త్వరలోనే ఛార్జిషీట్ దాఖలు చేయనుంది.రంగంలోనికి ఏసీబీ అధికారులు : ఫార్ములా ఈ-రేసు కేసులో మొదట్లో కీలకంగా ఉన్న ఏస్‌నెక్ట్స్‌జెన్ సంస్థ ప్రతినిధులను ఏసీబీ జనవరిలో విచారించిన సంగతి తెలిసిందే. ఏస్ నెక్ట్స్‌జెన్ సంస్థ డైరెక్టర్ అనిల్‌ను దర్యాప్తు అధికారులు సుమారు రెండున్నర గంటల పాటు ప్రశ్నించారు. ఈ కేసులో ఏస్ నెక్స్ట్రెన్ సంస్థనే రేసు నిర్వహించాల్సి ఉండగా కార్ రేస్‌కు సంబంధించి అనుమతులు పొందేందుకు సమర్పించిన పత్రాలు, బ్యాంకు ఖాతాలకు సంబంధించి వివరాలు గురించి ఏసీబీ అధికారులు ప్రశ్నించారు.వైదొల గడం వెనుక కారణాలపై ఆరా : డైరెక్టర్ అనిల్ ఏస్‌నెక్ట్స్‌జెన్ సంస్థలో మొదటి ప్రమోటర్‌గా ఉన్నారు. 9వ సీజన్ రేసు నిర్వహణ అనంతరం ఈ సంస్థ 10వ సీజన్ నిర్వహిచాల్సి ఉండగా ఒప్పందం నుంచి తప్పుకుంది. ఈ విధంగా అర్థాంతరంగా ఒప్పందం నుంచి వైదొలగడం వెనుక కారణాలపై ఏసీబీ లోతుగా ఆరా తీసింది. 9వ సీజన్ కోసం ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం గురించి పూర్తి వివరాలపై ఏసీబీ అధికారులు ప్రశ్నించరు. ఈ కేసులో ఇప్పటికే ఏ1గా కేటీఆర్, ఏ2 అప్పటి మున్సిపల్ శాఖ కార్యదర్శి అర్విద్‌కుమార్, ఏ3 పూర్వ హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలను విచారణ చేసింది.ఒప్పందానికి మధ్యలోనే బ్రేక్ : 2022 అక్టోబరు 25న జరిగిన మొదటి ఒప్పందం ప్రకారం సీజన్ 9, 10, 11, 12 రేస్‌ల నిర్వహణ ఖర్చులను ఏస్‌నెక్ట్స్‌జెన్ భరిస్తామని చెప్పింది. హైదరాబాద్‌లో2023 ఫిబ్రవరి 10, 11 తేదీల్లో సీజన్ - 9 ఫార్ములా ఈ-రేస్ జరిగింది. అనంతరం 2024 ఫిబ్రవరిలో జరగాల్సిన సీజన్-10 రేస్ కోసం ఫార్ములా-ఈ ఆపరేషన్స్ (ఎఫ్ఈవో) సంస్థకు 2023 మే లోనే 50 శాతం సొమ్ము (రూ.90 కోట్లు) చెల్లించాల్సి ఉండగా ఏస్‌నెక్ట్స్‌జెన్ కంపెనీ ముందుకు రాలేదు. సీజన్-9 ఫార్ములా ఈ-రేసు నిర్వాహణతో తమకు భారీగా నష్టం వాటిల్లిందంటూ ఏస్‌నెక్ట్స్‌జెన్ కంపెనీ చేతులెత్తేసింది.ఈ నిర్ణయంతోనే వివాదం : దాంతో ప్రమోటర్‌గా హైదరాబాద్ మెట్రో డెవలప్‌మెట్ అథారిటీ (హెచ్ఎండీఏ)నే పోషించాలని అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో 2023 అక్టోబరు 5, 11 తేదీల్లో రూ. 45.71 కోట్లను ఎఫ్ఈవోకు హెచ్ఎండీఏ నేరుగా బదిలీ చేసింది. ఈ వ్యవహారమే ఇప్పు డు ఈ మొత్తం వివాదానికి తెరలేపింది.బాధ్యతల నుంచి అకస్మాత్తుగా తప్పుకున్న ఏస్‌నెక్ట్స్‌జెన్ కంపెనీ మీద అప్పటి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ఏసీబీ అధికారులు దృష్టి సారిం చారు. ఈ దిశగానే విచారణకు రావాలని జనవరి 16న నోటీసులు జారీ చేశారు. తరువాత విచారణకు ఏస్‌నెక్ట్స్‌జెన్ డైరెక్టర్ హాజరయ్యారు.

## 20 వేల పోస్టులతో పోలీస్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వాలి




హైదరాబాద్, నవంబర్ 20 : రాష్ట్ర పోలీస్ శాఖలోని అన్ని విభాగాల్లో ఖాళీలను భర్తీ చేసేందుకు తక్షణమే 20 వేల పోస్టులతో ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వాలని పోలీస్ ఉద్యోగాల నిరుద్యోగ జేఏసీ ప్రతినిధులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయమై ఇప్పటికే టీజీఎల్పీఆర్బీ బోర్డుకి, మంత్రులందరికీ కూడా వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. అయినా ఎటువంటి స్పందన లేదని దుయ్యబట్టారు. నిరుద్యోగులను ఆదుకుంటామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను నమ్మించి గొంతు కోసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావొస్తున్నా ఒక్క పోలీస్ ఉద్యోగం భర్తీ చేయలేదని విమర్శించారు. విడుదల చేసే నిరుద్యోగులను నోటిఫికేషన్‌లో వయో పరిమితిని 35 ఏండ్లకు పెంచాలని, అలాగే జీఓ నంబర్ 46ను రద్దుచేసి, లాంగ్ జంప్‌ను 3.8 మీటర్లకు తగ్గించాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల లోపు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకపోతే ఎన్నికల్లో తమ సత్తా చూపిస్తామని జేఏసీ ప్రతినిధులు ఆకాశ్, నవీన్ పట్నాయక్. శింబునాయక్, సందీప్, చెర్రీ ప్రవీణ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# అక్రమ కేసులతో కేటీఆర్

## - బీఆర్ఎస్ నాయకుల మనోస్థైర్యాన్ని దెబ్బతీయలేరు



హైదరాబాద్: హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని పెంచిన కేటీఆర్ పై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడమే రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నాడని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావువిమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతున్న కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి రాక్షసానందం పొందటం అప్రజాస్వామికమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల వేళ రాజకీయ లబ్ధి పొందేందుకు చేస్తున్న చిల్లర డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. అక్రమ కేసులతో కేటీఆర్, బీఆర్ఎస్ నాయకుల మనోస్థైర్యాన్ని దెబ్బతీయలేరని ఎక్స్ వేదికగా వెల్లడించారు.'మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రాజకీయకక్ష సాధింపు చర్యలకు పరాకాష్ట ఇది. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ప్రశ్నించే గొంతులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నొక్కే ప్రయత్నం చేస్తుండటం దుర్మార్గం. పూర్తి పారదర్శకతతో నిర్వహించిన ఫార్ములా ఈ-రేస్‌లో రెండేళ్లుగా కోడిగుడ్డుపై ఈకలు పీకుతున్నది కాంగ్రెస్ సర్కార్. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని పెంచిన కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నడు రేవంత్ రెడ్డి. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతున్న కేటీఆర్ పై అక్రమ కేసులు బనాయించి రాక్షసానందం పొందటం అప్రజాస్వామికం.స్థానిక సంస్థల ఎన్నికల వేళ రాజకీయ లబ్ధి పొందేందుకు చేస్తున్న చిల్లర డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారు. అక్రమ కేసులతో కేటీఆర్, బిఆర్ఎస్ నాయకుల మనోస్థైర్యాన్ని దెబ్బతీయలేరు. కేటీఆర్‌కు బీఆర్ఎస్ పార్టీ పూర్తి ఉంటుంది. రేవంత్ రెడ్డి దుర్మార్గ వైఖరిని న్యాయపరంగా ఎదుర్కొంటాం.' అని ట్వీట్ చేశారు.

# 2015 గ్రూప్ 2 వివాదం కమిషన్ కీలక నిర్ణయం




తెలంగాణ లో పోటీ పరీక్షల నిర్వహణ గందరగోళంగా తయారయ్యింది. గత బీఆర్ఎస్ పాలనలో పేపర్ లీకేజీలు వంటి వివాదాలతో.. గ్రూప్ 1 పరీక్ష పలు మార్లు రద్దయిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే తాజాగా తెలంగాణ హైకోర్టు.. పదేళ్ల క్రితం అనగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత నిర్వహించిన గ్రూప్ 2 పరీక్షను రద్దు చేస్తూ తీర్పు వెల్లడించడం సంచలనంగా మారింది. ఈ పరీక్ష నిర్వహణే చాలా గందరగోళంగా సాగింది. చాలా పరీక్ష కేంద్రాల్లో వైటనర్ వినియోగించారు. దీనిపై అప్పట్లోనే పెద్ద వివాదం రేగింది.ఇక తాజాగా కోర్టు కూడా మరోసారి వైట్‌నర్ అంశాన్ని ప్రస్తావిస్తూ.. గ్రూప్ 2 నోటిఫికేషన్ రద్దీ చేసింది. ఈక్రమంలో దీనిపై అప్పీల్‌కు వెళ్లాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్( టీజీపీఎస్సీ ) నిర్ణయించింది. బుధవారం చైర్మన్ బుర్ర వెంకటేశం అధ్యక్షతన కమిషన్ అత్యవసరంగా భేటీ అయింది. గ్రూపు-2 సెలెక్షన్ లిస్టు రద్దుతో తలెత్తిన పరిణామాలు, కోర్టు తీర్పులోని అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.హైకోర్టు తీర్పుపై న్యాయ నిపుణుల సలహా తీసుకున్న తర్వాతే.. డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేయాలని టీజీపీఎస్సీ నిర్ణయించుకుంది. అయితే గ్రూప్ 2 భర్తీకి సంబంధించి.. సుప్రీం కోర్టు దాకా వెళ్లివచ్చిన తర్వాతే ఫైనల్ రిజల్ట్ విడుదల చేశారని.. టీజీపీఎస్సీ కమిషన్ అధికారులు తెలిపారు. ఇదిలా ఉంటే ఈ గ్రూప్ 2 అంశంపై తెలంగాణ హైకోర్టు కూడా తన తీర్పులో.. అనేకసార్లు.. టెక్నికల్ కమిటీ సిఫారసులను.. అప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వంతో పాటు కమిషన్ అధికారులు కూడా పట్టించుకోలేదని పేర్కొన్నది.ఈ నేపథ్యంలో కమిషన్ అధికారులు.. అప్పటి టెక్నికల్ కమిటీ ఏ అంశాలను సిఫారసు చేసిందనే విషయాన్ని పరిశీలిస్తున్నారు. అలానే అప్పట్లో కమిషన్‌లో కీలకంగా వ్యవహరించిన వారితో ఇప్పుడున్న కమిషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం మాట్లాడరాని తెలుస్తోంది. ఈ పరీక్షకు సంబంధించి వైట్‌నర్ అంశమే వివాదానిక మూల కారణం. దీంతో2015 గ్రూప్%-%2 వాడిన అభ్యర్థుల వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. అప్పటి గ్రూప్ 2 నోటిషికేషన్‌కు సంబంధించి సుమారు 4.7 లక్షలకు పైగా క్యాండిడేట్స్ పరీక్ష రాశారు. వీరందరికీ సంబంధించి 22 లక్షల ఆన్సర్ షీట్లు (ఓఎంఆర్) పరిశీలించాల్సి ఉంది.

## ఉల్లాసంగా, ఉత్సాహంగా

# ప్రధాని మోదీ



పాట్నా, నవంబర్ 20: ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతున్నారు. బిహార్లో ఎన్డీయే విజయాన్ని పూర్తిగా ఆస్వాదిస్తున్న ప్రధాని మోదీ, 'గంచా మూమెంట్' తీసుకొచ్చారు. మెడలోని కండువా తీసి తలపై గుండ్రంగా తిప్పుతూ జనాన్ని ఉర్రూతలూగించారు. బిహార్ ముఖ్యమంత్రి నీతీష్ కుమార్ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన ప్రధాని ఉదయం నుంచీ చాలా ఉత్సాహంగా కనిపించారు. వేదిక వద్దకు చేరుకునే సందర్భంలో కూడా ప్రధాని తన కండువా గాల్లో ఊపుతూ అక్కడికి చేరుకున్న ప్రజల్ని ఉత్సాహపరిచే యత్నం చేశారు.కాగా, బిహార్‌కు పదవసారి ముఖ్యమంత్రిగా నితీష్ కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోదీ, అమిత్ షా తదితర ఎన్డీయే పెద్దలు హాజరయ్యారు. పాట్నాలోని గాంధీ మైదాన్‌లో జరిగిన ఈ వేడుకకు భారీ ఎత్తున జనం హాజరయ్యారు. ఈ సందర్భంగా పీఎం మోదీ తన కండువాతో జనాల్ని ఉత్సాహపర్చారు.గవర్నర్ ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్ ముఖ్యమంత్రి, మంత్రుల చేత ప్రమాణ స్వీకారాలు చేయించారు. ముఖ్యమంత్రిగా నితీష్ కుమార్ (జేడీ-యూ), బీజేపీ నేతలు సామ్రాట్ చౌదరీ, విజయ్ కుమార్ సిన్హా ఉప ముఖ్యమంత్రులుగా, మరో 26 మంది మంత్రులుగా ఇవాళ ప్రమాణ స్వీకారం చేశారు.

## వారి జోలికి వెళ్తే

# తోలు తీస్తం



హైదరాబాద్ : పోలీస్ అధికారులు, ఉపాధ్యాయులు, ఆర్టీసీ సిబ్బంది సహా ఏ ప్రభుత్వ ఉద్యోగి విధులు నిర్వహి స్తున్నప్పుడు వారిని అడ్డుకోవడం, మాటల బెదిరింపులకు దిగడం, దాడి చేయడం వంటి చర్యలు తీవ్రమైన నేరాలని.. ఈ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవ హరిస్తే వారిపై భారత న్యాయ సంహిత లోని 221, 132, 121(1) సెక్షన్ల కింద వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. అవసరమైతే హిస్టరీ షీట్లు కూడా తెరుస్తాం అని ఆయన ఎక్స్ వేదికగా వార్నింగ్ ఇచ్చారు.ఒక్కసారి అయినా ఇలాంటి కేసు నమోదైతే అది వ్యక్తి భవిష్యత్తుపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని ఆయన హెచ్చరించారు. "ఒక కేసు జీవితాన్నే మార్చేస్తుంది. పాస్‌పోర్ట్ జారీకి సమస్యలు వస్తాయి, ప్రభుత్వ ఉద్యోగాలకు అవకాశాలు తగ్గిపోతాయి, జీవితాంతం ప్రతికూల ప్రభావాల్ని ఎదుర్కోవాల్సి వస్తుంది. చేసే ఒక తప్పు.. భవిష్యత్ మొత్తాన్ని అంధకారంలోకి నెట్టేస్తుంది" అని సజ్జనార్ తీవ్రంగా హెచ్చరించారు.ప్రభుత్వ అధికారుల భద్రత, గౌరవం, వారి విధులకు రక్షణ కల్పించడం పోలీసుల బాధ్యత అని సీపీ చెప్పారు. ప్రజలు వివాదాలను చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలని, అధికారుల విధులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆటంకం కలిగించవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

# అద్దె భవనాలలో అంగన్వాడి సెంటర్లు

**- అంగన్వాడీ కేంద్ర లకు సొంత భవనాలను నిర్మించాలి పిల్లల తల్లిదండ్రులు**

**పుల్కల్ వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి 20**

పుల్కల్ మండల కేంద్రంలో 4 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి నిరుపేద విద్యార్థులకు మంచి మనసుతో అంగన్వాడీ టీచర్లు మంచి చదువు ఆటపాటలు నేర్పుతున్న వారికి అద్దె భవనాలతో ఇబ్బందులు అవుతున్నాయి రెండు అంగన్వాడి సెంటర్లలో ఆయాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు 4 అంగన్వాడి కేంద్రాలకు ఒకే ఒక్క అంగన్వాడి భవనం ఉంది మిగతా మూడు సెంటర్లు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి అట్టి భవనాలు సరిగ్గా లేకపోవడంతో అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే నిరుపేదల కుటుంబాల పిల్లలు అట్టి అంగన్వాడి కేంద్రాలకు వచ్చేందుకు భయపడుతున్న రు అంగన్వాడి ఉపాధ్యాయులు ఆయాలు తీవ్ర అష్ట కష్టాలు పడుతున్నారు రెండు సెంటర్లలో ఆయాలు లేక టీచర్లే ఆయాలుగా పిల్లలకు సేవ చేస్తుండడం చాలా బాధాకరం ఇప్పటికైనా మంత్రివర్యులు అయినా దామోదర్ రాజనర్సింహ స్పందించి మండల





కేంద్రంలో ఉన్న ప్రతి అంగన్వాడి కేంద్రానికి పక్క భవనాలు నిర్మించేలా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని పలు అంగన్వాడి లో చదువుతున్న పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు కావున నిరుపేద కుటుంబాలకు చెందిన పిల్లలకు మంచి చదువులు చెప్తు వారి అలనా పాలన సమయస్ఫూర్తితో చూస్తు అంగన్వాడి సెంటర్కు వచ్చే విధంగా అలవాటు చేస్తున్న అంగన్వాడి టీచర్లకు పిల్లల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు తల్లిదండ్రులను కాదని అంగన్వాడి స్కూల్లలో చదవడానికి ఇష్టపడుతున్న పిల్లలను చూసి తల్లిదండ్రులు సంతోషం వ్యక్త పరుస్తున్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అంగన్వాడి భవనాలు నిర్మించాలని అద్దె భవనాలలో కొనసాగడం పిల్లలకు ఇబ్బంది అవుతుందని దీనిపై త్వరలో నిర్ణయం తీసుకొని నిరుపేద విద్యార్థులకు మేలు చేయాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఫొటో వీడియో గ్రాఫర్ల నూతన కార్యవర్గం ఎన్నిక



**మనోహరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : :-** మేడ్చల్ ఫోటో వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. సంఘం సభ్యుల సమక్షంలో నూతన అధ్యక్షులుగా తాటికొండ బాలరాజ్, ఉపాధ్యక్షులుగా మంచి నంద కిషోర్ లతో పాటు కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోటో వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో మేడ్చల్ ఫోటో వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

# శ్రీ పాద వల్లభ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో, మహా అన్న ప్రసాద కార్యక్రమం

**మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్:** ప్రతి నెల అమావాస్య రోజున ఏడుగుళ్ళు అమ్మవారి ఆలయం దగ్గర ఆకలితో ఉన్న వారికి కడుపు నిండా అన్నం పెడుతున్న శ్రీ పాద వల్లభ ట్రస్టు దాతలు, ఎవరు కూడా ఆకలితో ఉండకూడదని శ్రీ పాద వల్లభ ట్రస్టు లక్ష్యం, దాదాపు,500, మందికి పైగా మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, సహాయ సహకారాలు అందజేసిన దాతలకు పేరు పేరునా ధన్యవాదాలు. ఈ కార్యక్రమం లోపాల్గొన్నవారు, శ్రీ పాద వల్లభ ట్రస్టు చైర్మన్ రమేష్ గుప్తా,నరేంద్ర చారి, నర్సింహులు పటేల్,శేకర్ పటేల్, సంతోష్ గుప్తా,ఓం కార్ గుప్తా, కుమ్మరి జహంగీర్, మల్లికార్జున స్వామి,తదితరులు పాల్గొన్నారు,





# సదాశివపేటలో హనుమాన్ నగర్ కాలనీ శ్రీ వీరాంజనేయ స్వామి వాహనం ఉష్ణం గజస్తంభం ప్రతిష్ఠోత్సవాలు

**సదాశివపేట వాస్తవ తెలంగాణన్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో హనుమాన్ నగర్ కాలనీ శ్రీ వీరాంజనేయ స్వామి వాహనం ఊష్ట%శీ% ధ్వజ స్థంభ ప్రతిష్ఠోత్సవ ఆలయ కమిటీ భక్త బృందం స్వస్తి శ్రీ చా%శీ%ద్ర మాన విశ్వసునామ సంవత్సర మార్గశిర మాస శు చవితి సోమవారం నుండి 24-11-2025 మొదలుకొని మార్గశిర శుక్ల షష్ఠి బుధవారం 26-11-2025 వరకు శ్రీ వీరాంజనేయ స్వామి ప్రతిష్ఠోత్సవాలు కార్యక్రమంలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఆలయ కమిటీ భక్త బృందం కోరారు



# మరో వైన్స్ పై అధికారులకు ఫిర్యాదు

**- నాగారం లో ఎందుకు ఈ వైన్స్ లపై తిరుగుబాటు**
**- మొదలు పెట్టింది ఎందుకు?ఎవరు.**
**- స్వప్రయోజనమా, ప్రజా ప్రయోజనమా.**
**- ఇది ఎక్కడకు దారితీస్తుందో వేచి చూడాలి**





**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ లో నీ దత్తాత్రేయా కాలనీ లోని, శివాలయం ఎదురుగా, నాగారం నుండి ఈసిఐఎల్ వెళ్ళే మెయిన్ రోడ్డుకు అనుకోని ఉన్నా ధరణి వైన్స్ పై గురువారం కాలనీ వాసులు మున్సిపాలిటీ కమిషనర్ భాస్కర్ రెడ్డి కి మరియు కీసర పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.వైన్స్ పరిమిట్ ల వల్ల కాలనీ వాసులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మద్యం తాగి కాలనీ రోడ్లలో మూత్ర విసర్జన చేస్తున్నారు. మహిళల కు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తు అయితే నాగారం మున్సిపాలిటీ లలో మద్యం దుకాణంలపై తిరుబాటు ఎందుకు మొదలైంది అనేది లక్షల ప్రశ్నా? ఎందుకు అంటే. ఇలా వైన్స్ లు ఇలా ఇంతకు ముందు కూడా ఇదే ప్లేస్ లలోనే నడిపించారు. కానీ ఈ వైన్స్ లపై మొదలు పెట్టినా వ్యక్తి ప్రజాదరణ పొందినా వ్యక్తి, ప్రజా నాయకుడు. కానీ ఆ.. ప్రజా నాయకునికి ఒక వైన్స్ షాప్ ఉంది అని చాలా మంది చెబుతున్నా నిజం. మరి ఇలా వైన్స్ లపై తిరుబాటు దేనికి సంకేతం. ఇలా ఫిర్యాదు చేసినా ప్రతి వైన్స్ షాప్ లు అధికారిక ఆమోదం పొంది ఉన్నా మద్యం దుకాణలు. మరి ప్రజలు, ప్రజాప్రతినిధులు ఇలా మద్యం దుకాణాలపై ఫిర్యాదు చేయడం ప్రభుత్వ వ్యతిరేక విధానం కదా... ఇలా వైన్స్ లపై ఫిర్యాదు చేయడం,తిరుగుబాటు చేయడం మున్ముందు మద్యపాన నిషేధానికి పునాది గా మారుతాయా అని నాగారం మున్సిపాలిటీ ప్రజలు వాపోతున్నారు. అధికారికంగా ఆమోదం పొందిన మద్యం దుకాణంను ప్రభుత్వం రద్దు చేస్తుందా? లేదా ప్రజా నివాసాలకు దూరంగా తరలిస్తారా అనేది ప్రశ్నార్థకం.ఏది ఎమైన నాగారం మున్సిపాలిటీ ప్రజలు చేస్తున్నా ఈ తిరుగుబాటు ఏవిదంగా ముగుస్తుంది అని వేచి చూడాలి.

# నూతన సి సి రోడ్డు పనులు ప్రారంభం పాల్గొన్నా ముప్పు శ్రీనివాస్ రెడ్డి



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపల్ పరిధి బృందావన్ కాలనీ మరియు రాజ్ సుక్ నాగర్ కాలనీ వాసుల పిలుపుమేరకు నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభోత్సవం లో నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో నాగారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు పంగ హరిబాబు, అన్నం రాజ్ సుమిత్ర సురేష్, జై దాసు, వి మల్లారెడ్డి, వేణుగోపాలరావు, బాలరాజు, తిరుపతయ్య , కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

# దళిత జర్నలిస్టు ఫోరం గౌరవ అధ్యక్షులుగా మంత్రి వివేక్ వెంకటస్వామి

**- దళిత జర్నలిస్టు ఫోరం సభ్యులకు తన సంపూర్ణ మద్దతు**
**- గడ్డం వివేక్ వెంకటస్వామి కార్మిక, మైనింగ్ శాఖ, జియాలజీ శాఖ మంత్రి**




**వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవంబర్ 20** దళిత జర్నలిస్టు ఫోరం గత పదేళ్లలో జర్నలిస్టుల హక్కుల కొరకై ఎంతో పోరాటం చేశామని, దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్ అన్నారు. దళిత జర్నలిస్ట్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా కార్మిక, మైనింగ్ శాఖ, మరియు జియాలజీ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు, దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్ తెలిపారు. ఈ సందర్భంగా గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ... దళిత జర్నలిస్టు ఫోరం సభ్యుల డిమాండ్స్ ను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, వారి సమస్యలను పరిష్కరిస్తారని, ఫోరం సభ్యులకు తను ఎల్లవేళలా సహకరిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరం తెలుగు రాష్ట్రాల వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు యాదగిరి, మీసాల ఎల్లేష్, శ్రీకాంత్, గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు దొమ్మాట శివకుమార్, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు రాపాక విజయ రాజు, పెద్దిగారి స్వామి రాష్ట్ర కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు

# ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు

**- తొలగించినా బస్టాప్ లను తిరిగి పునరుద్ధరించండి..**
**- బీజేపీ అధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యంలో వినతి పత్రం..**






**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో, ముఖ్యంగా రాంపల్లి, ఆర్ఎల్ నగర్, ఎస్వీ నగర్, దమ్మాయిగూడ రోడ్లలో రోడ్డు విస్తరణలో భాగంగా బస్‌స్టాప్‌లను తొలగించడం జరిగింది., అదే స్థానంలో పునర్నిర్మించాలని కోరుతూ నాగారం మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు కొండబోయిన నాగరాజు యాదవ్ అధ్యక్షతన నాగారం మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జెడ్పీటీసీ సభ్యులు మునిగంటి సురేష్ మాట్లాడుతూ, ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న బస్‌స్టాప్ లు తొలగించడం వల్ల ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, రాబోయే ఎండాకాలంలో మహిళలు, వృద్ధులు, రోగులు అనేక విధాలుగా ఇబ్బందులకు గురయ్యే అవకాశముందని తెలిపారు. అందువల్ల, తక్షణమే ఈ బస్‌స్టాప్‌లు ఉన్న స్థానంలోనే మళ్లీ నిర్మించాలని ప్రజల తరఫున నాగారం మున్సిపాలిటీ బీజేపీ నాయకత్వం అధ్యక్షుడు నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో కోరారు.అలాగే, బస్‌స్టాప్ లేకపోవడం వల్ల సరైన బస్టాప్ పాయింట్లు తెలియక ప్రజలు అయోమయానికి గురవుతున్నారని తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన,. ప్రస్తుతం ఉన్నా బస్టాప్ పాయింట్ల వద్ద ఫ్లెక్స్ రూపంలో 'బస్‌స్టాప్' అని సూచించే బోర్డులు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ కి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బిజా శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు బొమ్మిడి బుచ్చిరెడ్డి, నక్క కిషోర్ గౌడ్, అంకర్ల శ్రీనివాస్, మామిడి జంగారెడ్డి, పోతంశెట్టి వెంకటేశ్వరరావు, సూర్యశేఖర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, వల్లాల శ్రీనివాస్ గౌడ్, ఎలసాని నాగరాజు యాదవ్, జూపల్లి నరేష్, సతీష్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, వినయ్ రెడ్డి, వెంకటచారి, శ్రీకాంత్ యాదవ్, మధు గౌడ్ అలాగే ఎస్వీ నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# మేడ్చల్ తుమ్మ చెరువు శ్రీ కట్ట మైసమ్మ తల్లి ఆలయ కమిటీ తరపున దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు





**మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్:** కార్తీక మాసం అమావాస్య సందర్భంగా మేడ్చల్ తుమ్మ చెరువు శ్రీ కట్ట మైసమ్మ తల్లి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్న ప్రసాదంలో పాలుపంచుకుని విజయవంతం భక్తులందరికి ధన్యవాదాలు. అలాగే అన్న ప్రసాదంలో భాగస్వాములైన దాతలకు ఆలయ కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు. అదేవిధంగా రుచికరమైన వంటల వండకంలో పాల్గొన్న మహిళామణులకు పేరుపేరునా ధన్యవాదాలు. మైసమ్మ తల్లి చల్లని దీవెనలు వారి కుటుంబంపై ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. అలాగే తదుపరి అమావాస్య అన్న ప్రసాదంలో భాగస్వాములు, భక్తులు దేవాలయ కమిటీని సంప్రదించాలని కోరుతున్నాం, ఆలయ కమిటీ,చైర్మన్ వెల్లూర్ ప్రమోద్

# ఏఐసీసీ కార్యదర్శి జెట్టి కుసుమ్ కుమార్‌కు శుభాకాంక్షలు వెలువ



**కూకట్‌పల్లి నవంబర్ 20 (వాస్తవ తెలంగాణ )** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) కార్యదర్శిగా, ఒడిశా రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జిగా నియమితులైన సీనియర్ నాయకుడు జెట్టి కుసుమ్ కుమార్‌ను కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి గొట్టిముక్కల జశ్వంత్ రావు (జీజేఆర్) ఆధ్వర్యంలో నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన స్వగృహానికి వెళ్లి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.
పార్టీ పటిష్టత కోసం నిరంతరం కృషి చేస్తున్న జెట్టి కుసుమ్ కుమార్‌కు జాతీయ స్థాయి బాధ్యతలు దక్కడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఒడిశా రాష్ట్ర ఇన్‌చార్జిగా ఆయన తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, పార్టీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గత ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థి సంజీవరావు, మాజీ ఉపాధ్యక్షురాలు రేష్మ, నాయకులు రాజేష్ గౌడ్, మాకదూమ్, రామారావు, జాన్, బాబురావు, శ్రీధర్ చారి, గిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాదుల ఆరాచాకాలపై పోరాడేది కమ్యూనిస్టులే

**- ఈసీఐఎల్ చేరుకున్న సిపిఐ బస్సు జాతా,ఘన స్వాగతం పలికిన నేతలు**

**- మేడ్చల్ జిల్లా కాప్రా మున్సిపాలిటీవిఎస్. బోస్**





**కప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేశంలో రానున్న రోజులలో మతోన్మాదుల మెడలు వంచేది కమ్యూనిస్టులేనని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈటీ. నర్సింహా అన్నారు.డిసెంబర్ 26వ తేదీన ఖమ్మంలో జరగనున్న సీపీఐ శతవసంతాల ముగింపు బహిరంగ సభ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో బాసర నుండి ప్రారంభమైన సీపీఐ బస్సు జాతా మేడ్చల్ జిల్లా ఈసీఐఎల్ కేంద్రానికి ప్రవేశించింది.దమ్మాయిగూడా నుండి ఈసీఐఎల్ లోని అంబేద్కర్ కూడలి వరకు సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ నాయకత్వం భారీ ఎత్తున జాతా బృందానికి స్వాగతం పలికి, అనంతరం చౌరస్తా వద్ద ప్రసంగించారు.జాతాకు నాయకత్వం వహిస్తున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్యపద్మ, వలి ఉల్లా ఖాద్రి, ఉప్పలయ్య,నరేంద్ర ప్రసాద్ లకు పార్టీ నాయకులు పూలమాలలు,ఎర్రని కండువాలు వేసి స్వాగతం పలకడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీఎస్. బోస్. మాట్లాడుతూ ఇటీవల దేశంలో అనేక రాష్ట్రాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ బీజేపీని ఓడించడంలో చతికిల పడిందని అన్నారు. మరోవైపు ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో కమ్యూనిస్టులు పురోగమిస్తున్నారని అన్నారు. భారత దేశంలో మావోయిస్టులు తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం అన్న తమ పంథాను వీడి ప్రజాస్వామ్య ఉద్యమాలలో కమ్యూనిస్టులతో కలిసి రావాలని అన్నారు.దేశంలో చీలిపోయిన కమ్యూనిస్టులు సైతం ఏకం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో నిరుద్యోగం, అధిక ధరలు పెరిగి పోతున్నాయని, రూపాయి పతనంతో మరింత ఆర్థిక మాంద్యం ఏర్పడిందని అన్నారు.ఈ క్రమంలో ప్రజలు కమ్యూనిస్టుల వైపు చూస్తున్నారని, దేశంలో మతోన్మాద శక్తులను ఎదుర్కొనేందుకు కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయంగా నిలిచారని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ అనేక సంఘాలను నిర్మాణం చేసిందని, విద్యార్థి యువజన మహిళా కార్మిక కర్షక మేధావి వర్గాలతో వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని ప్రజా సంఘాలకు దిశానిర్దేశం చేసిందన్నారు. మావోయిస్టు పార్టీ నాయకులను పట్టుకొని కాల్చి చంపి ఎన్కౌంటర్ అంటూ తప్పుడు ప్రకటనలు ఇస్తున్నది.బూటకపు ఎన్కౌంటర్ లు, బిజెపికి చేస్తున్న మానవ హననానికి వ్యతిరేకంగా ప్రజా స్వామిక వాదులు,రోడ్ల మీదికి రావాలని అన్నారు. అశేష త్యాగాలు చేసిన కమ్యూనిస్టు పార్టీ మరింత త్యాగాలకు సిద్ధపడుతూ భవిష్యత్తులో బిజెపి చేస్తున్న దుర్మార్గ రాజకీయాలను తిప్పి కొట్టడానికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునివ్వడం జరిగింది. అదే విధంగా జాతాకు నాయకత్వం వహిస్తున్న సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ. మాట్లాడుతూ 100 వసంతాల సీపీఐ అశేష త్యాగాలు చేసిందని, అధికార కాంక్ష ఉదేశ్యంతో కాకుండా నిత్యం ప్రజా సమస్యల పరిష్కారమే అజెండాతో ప్రజల మన్ననలు పొందిన ఏకైక రాజకీయ పార్టీ సీపీఐ అని అన్నారు. కానీ నేడు స్వార్థ ప్రయోజనాల కోసమే రాజాకీయాలు చేస్తున్నారని ప్రజలు గమనించాలని, అందుకే ప్రజల కోసం నిరంతరం ఉద్యమించే సీపీఐ ను ఆదరించాలని వారు అన్నారు. అదేవిధంగా విద్యార్థులు, నిరుద్యోగుల పట్ల పాలకుల నిర్లక్ష్య పూరిత విధానాలు మారాలని చదువు పూర్తి చేసిన వెంటనే ఉద్యోగాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై వున్నదని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జీ. దామోదర్ రెడ్డి,సాయిలు గౌడ్,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్ రావు, ధర్మేంద్ర,సత్య ప్రసాద్,శంకర్, రచ్చ కిషన్,నర్సింహా, సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ నేతలు నారా నర్సింహా,బాబురావు,సాంబశివరావు, జాన్, మిరియాల సాయిలు,స్వరూప, రాజేశ్వరి... ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నేతలు గిరిబాబు, వికాస్, నదీమ్, మహేష్, అజీమ్, శబాజ్, షోయబ్ లతో పాటు సుమారు100 మంది పాల్గొన్నారు.

# బల్దియా పరిధిలో ప్రతి వీధి దీపం వెలగాల్సిందే

**- అధికారులకు ఎమ్మెల్యే జిఎంఆర్ అదేశాలు**



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** జిహెచ్ఎంసి పరిధిలోని పటాన్చెరు, రామచంద్రపురం, భారతి నగర్ డివిజన్ల పరిధిలో గల ప్రతి వీధి దీపం వెలగాల్సిందేనని.. క్షేత్రస్థాయిలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం పటాన్చెరులోని క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి విద్యుత్ విభాగం అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బల్దియా పరిధిలోని మూడు డివిజన్ల పరిధిలో విద్యుత్ స్తంభాలు, లైట్ల పనితీరుపై ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో సమీక్షించాలని సూచించారు. కాలనీలలో వీధి దీపాలు వెలగకపోవడం మూలంగా అసాంఘిక కార్యక్రమాలు పెరిగిపోతాయని అన్నారు. శిథిలావస్థకు చేరుకున్న విద్యుత్ స్తంభాల స్థానంలో నూతన స్తంభాలను బిగించాలని ఆదేశించారు. వీధి దీపాల అంశంలో ఇబ్బందులు ఎదురైతే తన దృష్టికి తీసుకొని రావాలని సూచించారు. ఈ సమావేశంలో విద్యుత్ విభాగం డిఈ లక్ష్మీ ప్రియ, ఏఈ లికిత, తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా డివిజన్ వన్ - సాయి నగర్ లో ఇంటింటికి ప్రజల కోసం ప్రజల మధ్యే

**- మీకోసం౦ కప్రా డివిజన్ నాయకులు**

**- గోగీ శివకుమార్**



**కప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కప్రా డివిజన్ లో బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు గోగి శివకుమార్ మూడో రోజు కూడా సాయి నగర్‌లో ఇంటింటికి తిరిగి, ప్రతి ఒక్కరి సమస్యలు తెలుసుకుంటూ కప్రా నాయకులు గోగిశివాకుమార్ తెలిపారు.– నీటి సమస్యలు– డ్రైనేజీ ఇబ్బందులు– రోడ్లు%–%స్ట్రీట్ లైట్స్ లోపాలు – పెన్షన్%–%ఆరోగ్య ఇబ్బందులు– హౌసింగ్%–%విద్య%–%వైద్యం సమస్యలుప్రతి ఇంటి వద్ద ఆగి, ప్రజల మాట వినడం, నోట్ చేసుకోవడం%ా%వెంటనే పరిష్కార మార్గాలు చూపించడం ౦ ఇదే నా పని, ఇదే నా ధ్యేయంరాజకీయ ప్రయోజనాల కోసం కాదు%ా%సాయి నగర్ ప్రజల నమ్మకం కోసం, అభివృద్ధి కోసం, సేవ కోసం ముందుకు సాగుతున్నాను అని గోగి శివకుమార్ తెలిపారు.

# జ్యోతిర్వాస్తు విద్యా పీఠం లో ఏర్పాటు కానున్న ప్రపంచం లో అతి పెద్ద నంది విగ్రహం

**- ఎర్ధనురు గ్రామం లోని పెద్ద రాతి నుండి నంది విగ్రహం తీర్చిదిద్దడానికి శ్రీకారం**

**- నంది విగ్రహ పనుల పూజా కార్యక్రమం లో పాల్గొన్న జగ్గారెడ్డి**

**- సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి..**

**- ఆలయాలు, మసీదులు, చర్చిల కోసం నిధులు అందేలా చూస్తాలి**

**- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**



**సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్:** హిందూ, ముస్లిం, క్రిస్టియన్ తదితర మతాలకు సంబంధించిన ఆలయాలు, మసీదులు, ప్రార్థన మందిరాలు, ఇతర ధార్మిక కార్యక్రమాల కోసం సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి అవసరమైన నిధులు కేటాయించేలా చొరవ తీసుకుంటానని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. త్వరలో సంగారెడ్డి నియోజకవర్గానికి సీఎం రేవంత్ రెడ్డి వచ్చే అవకాశం ఉందని వివరించారు. సంగారెడ్డి మండలం ఫసల్వాది లోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో ప్రపంచంలోనే అతిపెద్ద నంది విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఎర్దనూరు గుట్టల్లో అవసరమైన పెద్ద రాయి ఇందులో భాగంగా ఎర్దనూరు గుట్టల్లో అవసరమైన పెద్ద రాయిని కనుగొన్నారు. ఆ బండరాయిని సంగారెడ్డిలోని విద్యాపీఠానికి త్వరలోనే తీసుకొచ్చేలా పనులు ప్రారంభించారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఈ పనులను పరిశీలించారు. నంది విగ్రహ నమూనాను ఈ సందర్భంగా జ్యోతిర్వాస్తు విద్యాపీఠం సిద్ధాంతి డాక్టర్ మహేశ్వర శర్మ ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# మూసాపేట్ జనతా నగర్ లో కార్డెన్ సర్చ్ నిర్వహించిన పోలీసులు



**కూకట్ పల్లీ నవంబర్ 20 (వాస్తవ తెలంగాణ)** కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలానగర్ డిసిపి కే సురేష్ కుమార్ ఆదేశాల మేరకు బాలానగర్ ఏసిపి పి నరేష్ రెడ్డి కూకట్ పల్లీ ఏసీపి రవి కిరణ్ రెడ్డి పర్యవేక్షణలో 12 మంది ఇన్స్పెక్టర్ల తో కలసి గురువారం సాయంత్రం కార్డన్ %డ% సెర్చ్ నిర్వహించారు. కూకట్ పల్లీ ఇన్స్పెక్టర్ కె వి సుబ్బారావు తెలిపిన వివరణ ప్రకారం 13 వందల నివాసాల లో సర్చ్ చేశారని ఈ సర్చ్ లో ఇద్దరు గంజాయి విక్రదారులు పత్రాలు లేని 15 వాహనాలను అదుపులోకి తీసుకునరని నేర చరిత్ర కలిగిన వారు ముగ్గురు ఉన్నారని మూసాపేట్ జనతా నగర్ ప్రాంతాలలో వివిధ రాష్ట్రాల్లకు చెందిన వారు తెలంగాణ 38 % ఆంధ్ర ప్రదేశ్ 32% ఒడిశా 19% పశ్చిమ బెంగాల్ 2% ఉత్తరప్రదేశ్ 3% బీహార్2% అస్సాం 1%మహారాష్ట్ర 2% ఇతర రాష్ట్ర లకు చెందినవారు 2% నివాసితులు ఉన్నారని తెలిపారు కా ర్డెన్ సర్చ్ లో ఎస్ ఐ లు 22, పోలీస్ సిబ్బంది 193 ఎస్ ఓ టీ ట్రాఫిక్ షీ టిమ్స్ పాల్గొనరు.

# అఫిడవిట్ దాఖలు చేయాల్సిందే వారికి స్పీకర్ నోటీసులు

**హైదరాబాద్, నవంబర్ 20:** పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేలకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ నోటీసులు జారీ చేయగా.. అందులో ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రం ఇప్పటి వరకు అఫిడవిట్‌లు దాఖలు చేయని పరిస్థితి. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి.. స్పీకర్ నోటీసులకు స్పందించని విషయం తెలిసిందే. దీంతో వారిరువురికి స్పీకర్ మరోసారి నోటీసులు జారీ చేశారు. అనర్హత పిటిషన్లపై అఫిడవిట్ దాఖలు చేయాలని అసెంబ్లీ స్పీకర్ స్పష్టం చేశారు.ఇక.. పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల విచారణ నేటితో (గురువారం)తో ముగియనుంది. కేసు విచారణ ఆలస్యంపై సుప్రీం సీరియస్ అవడంతో పాటు నాలుగు వారాలు గడువు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విచారణలో వేగం పెంచాలని అసెంబ్లీ స్పీకర్ నిర్ణయించారు. ఇందులో భాగంగా రెండో విడత విచారణలో భాగంగా నలుగురు ఎమ్మెల్యేలను నేడు విచారణకు పిలిచారు. ఉదయం ఎమ్మెల్యేల విచారణ మొదలైంది. పోచారం



శ్రీనివాస్ రెడ్డి వర్సెస్ జగదీశ్ రెడ్డి కేసును స్పీకర్ విచారించారు. ఇరు వర్గాల ఓరల్ ఆర్గ్యుమెంట్స్‌ను స్పీకర్ విన్నారు. అలాగే మధ్యాహ్నం అరికెపూడి గాంధీ వర్సెస్ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కేసు విచారించనున్నారు. వీరి విచారణ తో మొత్తం ఎనిమిది మంది ఎమ్మెల్యేల విచారణ పూర్తి అవుతుంది.ఢిల్లీకి దానం.మరోవై పు ఎమ్మెల్యే దానం నాగేందర్ ఢిల్లీ వెళ్లారు. ఏఐసీసీ పెద్దలను కలవనున్నారు. నేటితో ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ ముగియనున్నప్పటికీ ఇప్పటి వరకు దానం అఫిడవిట్లు దాఖలు చేయలేదు. విచారణకు హాజరైతే వేటు పడుతుందని దానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. వేటు పడితే ఆరు సంవత్సరాల పాటు పోటీ చేయడానికి నో ఛాన్స్. ఈ క్రమంలో రాజీనామా చేసేందుకు దానం మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. రాజీనామా చేస్తే తన పరిస్థితి ఏంటని పార్టీ పెద్దలతో దానం సంప్రదింపులు జరుపనున్నట్లు తెలుస్తోంది.

# టార్గెట్ ఫిక్స్ తెలంగాణలో రెండు రోజుల్లో కీలక పరిణామం

**హైదరాబాద్, నవంబర్ 20:** తెలంగాణలో మరో రెండు రోజుల్లో కీలక పరిణామం చోటుచేసు కోబోతుంది. దేశవ్యాప్తంగా మావోయిస్టుల ఏరివేత తారా స్థాయికి చేరుకున్న నేపథ్యంలో తెలంగాణలో రెండు రోజుల్లో సం చలన పరిణామాలు చోటుచేసుకోనున్నాయి. మావోయిస్టు ఏరివే తనే ప్రధాన లక్ష్యంగా బలగాలు పనిచేస్తున్నాయి.వచ్చే మార్చి నాటికి మావోయిస్టు లేకుండా చేస్తామన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాటలు నిజం కావటానికి దగ్గర పడే సమయం ఆసన్నమైంది. ఈ తరుణంలో నవంబర్ 28న ఛత్తీస్‌గఢ్ కేంద్రంగా అన్ని రాష్ట్రాల డీజీపీలతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమావేశం కానున్నారు. ఈ సమావేశంలో మావోస్టులప ప్రధానంగా చర్చించనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా తెలంగాణలో టార్గెట్‌ను పూర్తిచేయాలని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. ఇందులో భాగంగా మావోయిస్టు లొంగుబాట్లలో తెలంగాణ తమ టార్గెట్ ను పూర్తి చేయాలని భావిస్తున్నారు. రెండు రోజుల్లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులుగా ఉన్న కీలక నేతలు తెలంగాణ డీజీపీ ముందు లొంగిపోనున్నట్లు తెలుస్తోంది. మల్ల




రాజిరెడ్డి, ఆజాద్, దామోదర్ వంటి అగ్రనేతలు అడవిని వదిలి జనజీవన స్రవంతిలో కలవనున్నట్లు సమాచారం. మరోవైపు మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్ జీ కోసం ఏపీ పోలీసులు ఇప్పటికే తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. అతడు లక్ష్యంగానే ఏపీలో ఇంకా కూంబింగ్ కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో దేవ్ జీ సైతం తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోయే అవకాశం కనిపిస్తుంది.ఒకవేళ అదే జరిగితే తెలంగాణ పోలీసులు రికార్డు సృష్టించినట్టే..! ఇప్పటికే దేశవ్యాప్తంగా మావోయిస్టు లొంగుబాటులో సంఖ్యాపరంగా తెలంగాణ పోలీసులు ముందు ఉన్నారు. తెలంగాణ పోలీసుల ముందే వందల సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోయారు. ఇక దేవ్ జీ కూడా తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోతే అమిత్ షా మాటలు నిజమైనట్టుగానే భావించాలి.మావోయిస్టు పార్టీ అగ్రనాయకత్వం తెలంగాణతో ముడి పడి ఉంది. తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన వ్యక్తులే కేంద్ర కమిటీ సభ్యుల్లో ఎక్కువగా ఉన్నారు. ఇప్పటికే మల్లోజుల వేణుగోపాల్‌తో పాటు చంద్రన్న లాంటి అగ్రనేతలు అరణ్యాన్ని వదిలి జనారణ్యంలో కలిశారు. ఇక మిగిలిన వారిని కూడా లొంగిపోయేలా తెలంగాణ పోలీసులు వ్యూహాలు రచిస్తున్నారు. ఈ లొంగుబాటు చర్యలను ఛత్తీస్‌గఢ్ లో జరగనున్న డీజీపీ కాన్ఫ రెన్స్ లోపే పూర్తి చేయాలని తెలంగాణ పోలీసులు భావిస్తున్నారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీపై మంత్రి సీతక్క కీలక ఆదేశాలు

**హైదరాబాద్, నవంబర్ 20:** ఇందిరమ్మ చీరల పంపిణిపై అధికారులకు మంత్రి సీతక్కకీలక ఆదేశాలు జారీ చేశారు. ఇంటిం టికి ఇందిరమ్మ చీర పంపిణీ చేయాలని.. గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి చీరలు పంచాలని ఆదేశించారు. గ్రామ స్థాయి లో బృంద సభ్యులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి బొట్టుపెట్టి చీరలు అందజేయాలన్నారు. ఎస్‌హెచ్‌జీ వెలుపల ఉన్న మహిళలకు వెంటనే సభ్యత్వం వెను వెంటనే చీర పంపిణీ చేయాలని మంత్రి తెలిపారు. మహిళా స్వయం సహాయక బృందాల ప్రాముఖ్యతపై నియోజకవర్గ, మండల స్థాయి కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.పంపిణీ వివరాలు తప్పనిసరిగా ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ క్రమశిక్షణగా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. 18 ఏళ్లు పైబడిన ప్రతి మహిళకు చీర అందాలన్నారు. కొత్త లబ్ధిదారుల గుర్తింపుకు పౌర సరఫరా శాఖ సహకారం తీసుకోవా లని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు.కాగా.. తెల ంగాణ వ్యాప్తంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం మొ దలైంది. కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలను ఇవ్వాలని



ప్రభుత్వం నిర్ణయించింది. అర్హులైన మహిళలకు రెండు దశల్లో చీరలను పంపిణీ చేయనున్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా (బుధవారం) నుంచి ఈ కార్యక్రమం మొదలవగా.. తెలంగాణ తల్లి అవతరణ దినోత్స వం (డిసెంబర్ 9) మొదటి దశలో గ్రామీణ ప్రాంతాల్లో చీరలను పంపిణీ చేస్తారు. ఇక రెండ వ దశలో మార్చి 1 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంటే మార్చి 8 వరకు పట్టణాల్లో చీరలను పంచనున్నారు. ఇందిరమ్మ చీరలకు సంబంధించి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) పలు మార్గదర్శకాలను కూడా జారీ చేసింది. ప్రతీ మహిళకు బొట్టు పెట్టి చీరలు పంపిణీ చేయాలని స్పష్టం చేసింది. చీరలు తీసుకునేందుకు లబ్ధిదారులు ఆధార్ కార్డు చూపించాల్సి ఉంటుంది. అలాగే చీరలు తీసుకున్నాక ఫేషియల్ రికగ్నిషన్ యాప్ ద్వారా రికార్డు చేయాలి. సెర్ప్ సభ్యులు ముఖ గుర్తింపు యాప్ ద్వారా వారి ఆధార్ నంబర్‌ను చేసి, లబ్ధిదారుల ఫొటోను తీసి చీర అందజేస్తారు.

# సర్పంచులు లేక స్మశానాలుగా గ్రామాలు

**కరీంనగర్:** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికలు జరపకపోవడం వల్ల గ్రామాలు వల్లకాడులుగా మారాయని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటి పోయిన సర్పంచ్ ఎన్నికలు నిర్వహించక పోవడం సిగ్గుచేటు అన్నారు పోవడం సిగ్గుచేటు అన్నారు. గ్రామాల్లో బల్బులు పెట్టే వాళ్ళు లేరు, మురికి కాలువలు సాఫ్ చేసేవారులేరన్నారు. ప్రజల అవసరాలను పట్టించుకునే నాధులే లేడని, 15 ఫైనాన్స్ కమిషన్ నిధులు, ఫర్ క్యాపిటా నిధులు ఎన్నికలు జరగకుంటే రావన్నారు. అవి వస్తేనే గ్రామంలో అభివృద్ధి జరుగుతుందని, రెండేళ్లుగా అభివృద్ధి కుంటుపడిందన్నారు.సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ గుర్తులు ఉండవని, రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మరోసారి మోసగించేం దుకు 42 పర్సెంట్ రిజర్వేషన్లను పార్టీ పరంగా అమలు చేస్తామని చెబుతుందన్నారు. అసలు గుర్తులేలేని ఎన్నికలకు పార్టీ పరంగా ఎలా రిజర్వేషన్లు కల్పిస్తారని నిలదీశారు. గ్రామాల్లో



ఉండి ప్రజలకు సేవ చేసి సమస్యలను పరిష్కరిస్తానని విశ్వాసం కల్పించే వారిని ఎన్నుకుంటారన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎక్కువ మందిని గెలిపించడానికి బీజేపీ నాయకుడిగా నా ప్రయత్నం చేస్తున్నామన్నారు. బిల్లులు రాక సర్పంచులు ఉపసర్పంచ్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. బకాయిలన్నీ వెంటనే చెల్లించి పోటీ చేసే వారిలో విశ్వాసాన్ని నెలకొల్పాల న్నారు.నాయకుల మధ్య విభేదాలు మీడియా సృష్టిమా నాయకుల మధ్య విభేదాలు ఉన్నాయనేది కొన్ని ఛానెల్స్, యూ ట్యూబ్ చానల్స్, సోషల్ మీడియా సృష్టిస్తుందన్నారు. మా మధ్య ఎలాంటి విభేదాలు లేవని, మేమంతా భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో పనిచేస్తున్నామన్నారు. కొన్ని ఛానల్లు తమ రేటింగ్ పెంచుకునేందుకు తమ మధ్య విభేదాలు ఉన్నాయని ప్రసారం చేయడం సరికాదన్నారు

# ధర్మంపై తప్పుగా మాట్లాడితే ఏం జరుగుతుందో చూపిస్తాం

ముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి ఇటీవల గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్‌లో హనుమంతుడిపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్ప దం అవుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ వ్యాఖ్యలను ఖండిస్తూ.. పలు హిందూ సంఘాలు బీజేపీ నేతలు రాజమౌళిని విమర్శిస్తూ వీడియోలు విడుదల చేయడమే కాకుండా అతడు క్షమాపణలు చెప్పాలంటే డిమాండ్ చేశారు. అయితే రాజమౌళి వ్యాఖ్యలపై తాజాగా బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్రంగా స్పందించారు. రాజమౌళి నిజమైన నాస్తికుడైతే బహిరంగంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే రాజమౌళి తెరకెక్కించే ప్రతీ సినిమాను హిందూ సమాజం బహిష్కరించాలని రాజాసింగ్ పిలుపునిచ్చారు.దేవుళ్లపై సినిమాలు తీసి కోట్లు సంపాదించిన రాజమౌళి. ఇప్పుడు గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఏకంగా రాజమౌళి సినిమాలను బహిష్కరించండంటూ హిందువులకు పిలుపు ఇవ్వడం సెన్సేషన్‌గా మారింది. తాజాగా దీనిపై ఆయన ఓ వీడియో రిలీజ్ చేసి.. దర్శకుడు రాజమౌళిపై ఫైర్ అయ్యారు. రాజమౌళి సినిమాలను చూడొద్దని హిందువులకు పిలుపునిచ్చారు. విశ్వాసం లేదంటూ అదే దేవుళ్ళు, ధర్మంపై సినిమాలు తీసి కోట్లు సంపాదిస్తున్నారు. మూవీ ప్రచారం కోసం హనుమంతుడిపై కామెంట్స్ చేశావా.? నిజంగా నాస్తికుడివా డిక్లేర్ చేయ్.? అంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు రాజాసింగ్. 'నీలాంటి డైరెక్టర్‌ను హిందువులు పట్టించుకోరు. గతంలో కూడా



హిందూ దేవుళ్ళపై ఇష్టారీతిన మాట్లాడావు. ఇలాంటి నాస్తికుడు డైరెక్టర్‌గా తీసే సినిమాలు జనం చూడకండి. మన ధర్మంపై తప్పుగా మాట్లాడితే ఏమవుతుందో చూపిద్దాం' అంటూ గోషామహల్ ఎమ్మెల్యే వీడియోలో పేర్కొన్నారు. దేవుళ్లు అంటే నమ్మకం లేనప్పుడు ఆ సినిమాలు తీయడం ఎందుకు? అని రాజాసింగ్ ప్రశ్నించారు. గతంలో కూడా దేవుళ్లపై రాజమౌళి ఇష్టారీతిన వ్యాఖ్యలు చేశారని రాజా సింగ్ అన్నారు. అంతేగాకుండా తన కొత్త చిత్రం 'వారణాసి' ప్రమోషన్స్ కోసమే రాజమౌళి ఉద్దేశపూర్వకంగా అలా మాట్లాడారా అనే దానిపై వెంటనే క్లారిటీ ఇచ్చి క్షమాపణ చెప్పాలని రాజాసింగ్ డిమాండ్ చేశారు. అలాగే ధర్మంపై ఎవరు తప్పుగా మాట్లాడిన ఏం జరుగుతుందో చూపిస్తాం అని రాజాసింగ్ తీవ్రంగా హెచ్చరించారు. అయితే ఈ వ్యాఖ్యలపై రాజమౌళి ఎలా స్పందిస్తారనేది వేచి చూడాలి.అసలు ఏం జరిగిందంటేగ్లోబ్ ట్రాటర్ ఈవెంట్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో జక్కన్న తండ్రి విజయేంద్రప్రసాద్ రాజమౌళి వద్దకు వచ్చి హనుమంతుడిని తలచుకో అంతా సెట్ అవుతుందని చెబుతాడు. అయితే ఈ విషయంపై రాజమౌళి మాట్లాడుతూ.. నేను మాములుగా దేవుడిని నమ్మను. నాన్న గారు వచ్చి ఇందాక హనుమాన్ వెనకాల ఉంటాడు.. గుండెతట్టి నడిపిస్తాడు అని చెప్పారు.. ఇలా అయిన వెంటనే కోపం వచ్చిందండిఇదేనా నడిపించేది అని. మా ఆవిడకి హనుమంతుడు అంటే చాలా చాలా ఇష్టం.. ఫ్రెండ్ లాగా మాట్లాడుతది అతడితో.. మా ఆవిడా మీద కూడా కోపం వచ్చిందిళో% ఏంటి ఇదేనా చేసేది అని చెప్పుకోచ్చాడు. అయితే రాజమౌళి చేసిన వ్యాఖ్యలు పలు హిందు సంఘాలతో పాటు బీజేపీ నేతల మనోభావాలను దెబ్బతీశాయి. దీంతో రాజమౌళి వెంటనే క్షమాపణలు చెప్పాలంటూ సనతాన ధర్మ రక్షకులు డిమాండ్ చేస్తున్నారు.

# బీఆర్ఎస్ సీనియర్ నేత కన్నుమూత

## - బీఆర్ఎస్ నేత బోయపల్లి లింగంగౌడ్ మృతి



**హైదరాబాద్:** గోల్నాక డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బోయపల్లి లింగంగౌడ్(66) మృతిచెందాడు. లింగంగౌడ్ తన ద్విచక్ర వాహనంపై శివంరోడ్ వైపు వెళ్లి తిరిగి వస్తుండగా కిందపడడంతో గాయాలు కాగా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. లింగంగౌడ్ బీఆర్ఎస్?లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్?కు అతి సన్నిహితుడుగా కొనసాగుతున్నాడు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ నగరంలో లేకపోవడంతో విషయం తెలియగానే ఎమ్మెల్యే సతీమణి,మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మావెంకటేష్, కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ దంపతులు, పార్టీ నాయకులు ఆస్పత్రికి చేరుకుని పరిస్థితిని దగ్గరుండి పరిశీలిస్తుండగా వైద్యులు మృతిచెందాడని చెప్పగా వెంటనే అక్కడి నుంచి గోల్నాక డివిజన్ న్యూగంగానగర్‌లోని ఆయ న నివాసానికి మృతదేహాన్ని తీసుకవచ్చా రు. బుధవారం ఉదయం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వివిధ పార్టీల నాయకులు, సన్నిహితులు, గౌడసంఘం పెద్దలు,బీసీ సంఘాల నాయకులు ఆయన నివాసానికి తరలివచ్చి నివాళ్లు అర్పించారు. లింగంగౌడ్‌కు భార్య, ముగ్గురు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. లింగంగౌడ్ పార్థీవదేహంపై ఎమ్మెల్యే సతీమణి కాలేరు పద్మావెంకటేష్ బీఆర్ఎస్ జెండాను కప్పి నివాళ్లులర్పించారు. అంతిమయాత్రలో ఎమ్మెల్యే తనయుడు కాలేరు మణికాంత్, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని నివాళులర్పించారు. హ ్రాసపెంటలోని అంబర్‌పేట హిందూ శ్మశానవాటికలో అంత్యక్రియలు జరిగాయి.

# కేటీఆర్‌పై రాజకీయ కక్ష సాధింపు చర్యలు సరికాదు



**హైదరాబాద్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రాజకీయ కక్ష సాధింపు చర్యలు సరికాదు అని మాజీ ఎంపీ వినోద్ కుమార్ అన్నారు. సమాజంలో ప్రజల అంశాలపై ప్రశ్నించే గొంతులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నొక్కే ప్రయత్నం చేయడం రాజ్యాంగ విరుద్ధం అని మండిపడ్డారు. పూర్తి పారదర్శకతతో నిర్వహించిన ఫార్ములా ఈ రేస్‌లో రెండేళ్లుగా కోడిగుడ్డుపై ఈకలు పీకుతున్నది కాంగ్రెస్ సర్కార్ అని విమర్శించారు.హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని పెంచిన కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నడు రేవంత్ రెడ్డి అని వినోద్ కుమార్ ధ్వజమెత్తారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతున్న కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి రాక్షసానందం పొందటం అప్రజాస్వామికం. అక్రమ కేసులతో కేటీఆర్, బిఆర్ఎస్ నాయకుల మనోస్థైర్యాన్ని దెబ్బతీయలేరు. సీఎం రేవంత్ రెడ్డి కుట్రలను న్యాయపరంగా ఎదుర్కొంటాం అని వినోద్ కుమార్ పేర్కొన్నారు.

# కోర్టుకు హాజరైన కేంద్ర మంత్రి బండి సంజయ్



**హైదరాబాద్, నవంబర్ 20:** కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ (గురువారం) నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. గతంలో తనపై నమోదైన పలు కేసుల నేపథ్యంలో విచారణ కోసం కోర్టు వెళ్లారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ పని చేసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో నల్గొండలోని వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్, బీజేపీ నేతల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది.అలాగే హుజూర్‌నగర్ నియోజకవర్గం నేరేడుచర్లలో బండి సంజయ్ కాన్వాయ్‌పై బీఆర్ఎస్ నేతలు రాళ్ల దాడి చేశారు. నాటి ఘటనల్లో బండి సంజయ్‌పై పోలీసులు మూడు కేసులు నమోదు చేశారు. ఈ కేసుల విచారణలో భాగంగానే కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్.. నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. అయితే, విచారణ అనంతరం జనవరి 7వ తేదీకి ఈ కేసును న్యాయమూర్తి వాయిదా వేశారు.బండి సంజయ్‌కు హైకోర్టులో ఊరటకేంద్ర హోం శాఖ మంత్రి బండి సంజయ్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. గతంలో కమలాపూర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును గురువారం హైకోర్టు కొట్టేసింది. 2023లో 10వ తరగతి ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై ఈ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఇందులో బండి సంజయ్ పేరును ప్రధాన నిందితుడిగా కమలాపురం పోలీసులు చేర్చారు.రాజకీయ కక్షల కారణంగానే ఈ కేసు నమోదు చేశారని హైకోర్టుకు బండి సంజయ్ న్యాయవాది తెలిపారు. కేసు నమోదులో సరైన సెక్షన్లు కానీ.. దర్యాప్తులో పూర్తి వివరాలు కానీ లేవని హైకోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ఈ కేసును కొట్టేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

# ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపాలి



**జనగామ చౌరస్తా, నవంబర్ 20 :** ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. గురువారం జనగామ పట్టణంలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మావోయిస్టులను వచ్చే మార్చిలోపు ఏరి వేస్తామని స్వయంగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మాట్లాడడం రాజ్యాంగ విరుద్ధం అని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశిస్తే, అమిత్ షా అమలు చేస్తున్నాడని పేర్కొన్నారు. డెడ్ లైన్‌లు పెట్టి మరీ మావోయిస్టుల ప్రాణాలు తీయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు.కేంద్ర ప్రభుత్వం చేస్తున్న బూటకపు ఎన్ కౌంటర్లను ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరారు. లొంగి పోవడానికి వచ్చిన మావోయిస్టులను కేంద్ర బలగాలు పట్టుకొని కాల్చి చంపుతున్నారని విమర్శించారు. ఏ వ్యక్తిని కూడా చంపే అధికారం ప్రభుత్వానికి కానీ పోలీసులకు కానీ లేదన్నారు. ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్న మావోయిస్టు అగ్రనేత తిరుపతిని న్యాయస్థానం ఎదుట ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. జరుగుతున్న బూటకపు ఎన్ కౌంటర్లపై న్యాయస్థానాలు సుమోటోగా కేసు నమోదు చేసి విచారణ జరపాలని సూచించారు. దేశంలో మనుధర్మ శాస్త్రాన్ని బీజేపీ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.సామాజిక, రాజకీయ అసమానతలు ఉన్నంతకాలం ఉద్యమాలు ఉంటాయని తెలిపారు. పోరాటాలు, ఉద్యమాలను ఆపడం మోదీ కాదు కదా తను తాత వల్ల కూడా కాదని ఎద్దేవా చేశారు. నియంత హిట్లర్ లాంటి వాళ్లనే మట్టికరిపించిన చరిత్ర ఎర్రజెండాకు ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా దేశంలో జరుగుతున్న ఉగ్రవాద చర్యలను మతపరంగా, రాజకీయంగా బిజెపి సర్కార్ ఉపయోగించుకుంటుందని విమర్శించారు. ఢిల్లీలో జరిగిన ఉగ్రవాద చర్యను బీహార్ ఎన్నికకు ముందు బీజేపీ ఉపయోగించుకోవడం దీనికి ఉదాహరణ అని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ అబ్బాస్, కార్యదర్శి మోకు కనకా రెడ్డి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్, రాపర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతు బజార్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**విజయవాడ, నవంబర్ 20:** నగరంలోని పటమట రైతు బజార్‌ను కలెక్టర్ లక్ష్మీ శా (గురువారం) ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతు బజార్‌లో ప్లాస్టిక్ వాడకం, పరిశుభ్రతపై ఎస్టేట్ ఆఫీసర్ రమేష్‌ను కలెక్టర్ ప్రశ్నించారు. రైతు బజార్‌లో బాగానే పరిశుభ్రత పాటిస్తున్నారని, ఇంకా బాగా చేయాలని అన్నారు. ప్లాస్టిక్ వినియోగం చాలా వరకు తగ్గించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం లక్ష్మీ శా మీడియాతో మాట్లాడుతూ.. స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్రలో భాగంగా రైతు బజార్‌లు, మార్కెట్‌లు తనిఖీ చేస్తున్నామన్నారు. పరిసరాల పరిశుభ్రత, కూరగాయల నాణ్యత, ధరలను పరిశీలించామని తెలిపారు.పటమట రైతు బజార్‌లో శుభ్రతను పాటిస్తున్నారని చెప్పారు. షాపుల్లో రైతులే ఉంటున్నారా, దళారులు ఉంటున్నారా అని చెక్ చేశామన్నారు. డ్వాక్రా మహిళలు ఎక్కడ నుంచి కూరగాయలు తెస్తున్నారనేది పరిశీలించామని అన్నారు. ధరల విషయంలో ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నామన్నారు. పాలిథిన్ కవర్లు వాడకూడదని చెబుతున్నామని.. పూర్తిగా ప్లాస్టిక్ మహమ్మారిని తరిమి కొట్టాలని వెల్లడించారు. రైతు బజార్లలో ప్లాస్టిక్ వాడకూడదని చెప్పామన్నారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలని కోరారు.పాలిథిన్ కవర్లు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి షాపు ఎదుట ధరల పట్టిక, కూరగాయల వివరాలు ఉంచాలని ఆదేశించారు. వినియోగదారులు కూరగాయల కోసం రైతు బజార్లకు వస్తారన్నారు. ఇక్కడ నుంచే ప్రజల్లో అవగాహన కలిగించి, ఎకో ఫ్రెండ్లీ రైతు బజార్లుగా మారుస్తామని కలెక్టర్ లక్ష్మీ శా పేర్కొన్నారు.

## సీబీఐ ప్రత్యేక కోర్టుకు హాజరైన జగన్
## ఆరేళ్ల తర్వాత వ్యక్తిగతంగా హాజరు



**హైదరాబాద్ :** వాహనదారులకు అలర్ట్. నేడు నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. ఆస్తుల కేసులో ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేడు (నవంబర్ 20) ఉదయం 10:30 గంటలకు నాంపల్లి ఏసీబీ కోర్టుకు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో కోర్టు పరిసర ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు గుమిగూడే అవకాశం ఉంది. దీని కారణంగా తీవ్ర ట్రాఫిక్ రద్దీ ఏర్పడే అవకాశం ఉన్నందున.. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ డైవర్షన్స్ ప్రకటించారు. ప్రయాణికులు నాంపల్లి కోర్టు మార్గంలో వెళ్లే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసులు సూచించారు.ట్రాఫిక్ మళ్లింపులు ఇలా.మసబ్‌ట్యాంక్, అల్సభా కేఫ్ మీదుగా నాంపల్లి క్రిమినల్ కోర్టు వైపు వచ్చే ట్రాఫిక్‌ను మేరోజ్ కేఫ్ వద్ద దారి మళ్లించి దర్గా–ఏక్ మినార్ – తాజ్ ఐలాండ్స్ మీదుగా పంపనున్నారు.తాజ్ ఐలాండ్స్, దర్గా మీదుగా నాంపల్లి క్రిమినల్ కోర్టు వైపు వచ్చే ట్రాఫిక్‌ను మేరోజ్ కేఫ్ వద్ద దారి మళ్లించి బజార్‌ఘాట్– గోకుల్‌నగర్ వైపు మళ్లించనున్నారు.లక్డీకాపూల్–రాయలసీమ రుచులు లేన్–ఫిక్కీ బిల్డింగ్ మీదుగా వచ్చే వాహనాలను ఫిక్కీ మార్గ్ వద్ద దారి మళ్లించి న్యూ హిమాలయా కేఫ్ – బజార్‌ఘాట్ వైపు డైవర్ట్ చేస్తారు.ఎంజే మార్కెట్ నుంచి తాజ్ ఐలాండ్స్ మీదుగా ఏక్ మినార్, దర్గా, నాంపల్లి క్రిమినల్ కోర్టు వైపు వెళ్లాలనుకునే వాహనాలను అవసరాన్ని బట్టి తాజ్ ఐలాండ్స్ వద్ద దారి మళ్లించి నాంపల్లి మెట్రో స్టేషన్ – చాపెల్ రోడ్ – అసెంబ్లీ మెట్రో స్టేషన్ వైపు మళ్లిస్తారు.మసబ్‌ట్యాంక్– అల్సభా కేఫ్– బజార్‌ఘాట్ మీదుగా వచ్చే వాహనాలను బజార్‌ఘాట్ చౌరస్తా వద్ద దారి మళ్లించి నీలోఫర్ కేఫ్ లేన్ – అయోధ్య జంక్షన్ – పీటీఐ బిల్డింగ్ వైపు మళ్లించనున్నారు.ఉదయం 10:30 గంటల సమయంలో నాంపల్లి కోర్టు మార్గంలో ప్రయాణించే వాహనదారులు, మెట్రో రైలును లేదా ప్రత్యామ్నాయ దారులను ఉపయోగించుకోవాలని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఏదైనా ట్రాఫిక్ ఇబ్బంది ఎదురైతే, వెంటనే ట్రాఫిక్ పోలీసులను సంప్రదించాలని కోరారు.కాగా, ఆస్తుల కేసులో జగన్ చివరి సారిగా 2020 జనవరి 10న వ్యక్తిగతంగా కోర్టుకు హాజరయ్యారు. ఆ తర్వాత ఆయన ఇప్పుడు మళ్లీ ఐదేళ్ల తర్వాత కోర్టుకు హాజరవుతున్నారు. మొత్తం 11 ఛార్జ్ షీట్ల విచారణలో భాగంగా ఏసీబీ న్యాయమూర్తి ఎదుట హాజరవుతున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు కోర్టు పరిసరాల్లో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు.

## ఆపరేషన్ సంభవ్ కొనసాగుతుంది
## ఏపీ డీజీపీ స్పష్టం



**అల్లూరి జిల్లా, నవంబర్ 20:** ఏపీలో ఆపరేషన్ సంభవ్ సక్సెస్ అయ్యిందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అన్నారు. గురువారం ప్రత్యేక హెలికాప్టర్‌లో రంపచోడవరం చేరుకున్న డీజీపీ.. ఏవోబీ ప్రాంతంలో ఏరియల్ సర్వే చేశారు. ఆపై జిల్లాలోని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన రెండు వరుస ఎన్ కౌంటర్లలో మావోయిస్టుల నుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధాలను పరిశీలించారు. ఎకే 47 గన్స్, రైఫిల్, పేలుడుకు ఉపయోగించిన వస్తువులను పరిశీలించారు. అనంతరం డీజీపీ మీడియాతో మాట్లాడుతూ.. మారేడుమిల్లిలో జరిగిన రెండు ఎన్ కౌంటర్లలో 13 మంది మావో యిస్టులు మృతి చెందారని తెలిపారు.50 మంది మావోయిస్టులను అరెస్ట్ చేశామన్నారు. ఈ ఏడాది జూన్‌లో రంపచోడవరంలో జరిగిన ఎన్ కౌంటర్‌లో లొంగిపోవాలని మావోయిస్టులను హెచ్చరించామని తెలిపారు. మావోయిస్టులు లేని ఏపీగా చేయాలనుకున్నామని వెల్లడించారు. ఆపరేషన్ సంభవ్ కొనసాగుతుందని డీజీపీ హరీష్ గుప్తా స్పష్టం చేశారు.కాగా.. రెండు రోజుల క్రితం అల్లూరు సీతారామరాజు జిల్లా మారేడుమిల్లిలో జరిగిన రెండు ఎన్‌కౌంటర్లలో అగ్రనేతలు నేలరాలిన విషయం తెలిసిందే. మొదటి ఎన్‌కౌంటర్‌లో మావో అగ్రనేత హిడ్మా, ఆయన సతీమణితో పాటు.. నలుగురు మావోయిస్టులు మరణించారు. రెండో రోజు జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడు మంది మావోలు హతమయ్యారు. వీరిలో కీలక నేతలు కూడా ఉన్నారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో లభించిన డైరీ ఆధారంగా ఏపీలోని పలు జిల్లాలో పోలీసులు, గ్రేహౌండ్స్, అక్టోపస్ బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. దాదాపు 50 మంది మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నారు. వారికి వైద్య పరీక్షల కోర్టులో హాజరుపర్చగా.. కోర్టు వారికి రిమాండ్ విధించిన విషయం తెలిసిందే.

## కుప్పం ప్రజలకు అండగా ఉంటాం: నారా భువనేశ్వరి




**చిత్తూరు, నవంబర్ 20:** కుప్పం నియోజకవర్గ ప్రజలకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ భవన్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి భరోసా ఇచ్చారు. కుప్పంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా గురువారం శాంతిపురంలోని తన నివాసంలో నారా భువనేశ్వరి గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల నుంచి అర్జీలను ఆమె స్వీకరించారు.డీకే పల్లి వద్ద కృష్ణా జలాలకు నారా భువనేశ్వరి జల హారతి ఇచ్చారు. అంతకు ముందు గంగమ్మ ఆలయంలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణమ్మకు చీర సారె అందించడం తన పూర్వ జన్మ సుకృతమని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో నారా భువనేశ్వరిని కలిశారు. స్వచ్ఛ భారత్ అవార్డులు గెలుచుకున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులను ఆమె అభినందించారు. దయాళ్ శ్రవణ్ ఫౌండేషన్ స్పాన్సర్ చేసిన వినికిడి పరికరాలను పంపిణీ చేశారు.అనంతరం డీకే పల్లి వద్ద కృష్ణా జలాలకు ఆమె జల హారతి ఇచ్చారు. అంతకు ముందు గంగమ్మ ఆలయంలో నారా భువనేశ్వరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణమ్మకు చీర సారె అందించడం తన పూర్వ జన్మ సుకృతమని ఆమె పేర్కొన్నారు. కుప్పంలో ఇలా శ్రీశైలం నుంచి వచ్చిన కృష్ణా జలాలను చూడడం తన జన్మలో మర్చిపోలేని అనుభూతిని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో మహిళలు తరలి వచ్చారు.నాలుగు రోజుల పాటు.కుప్పంలో నారా భువనేశ్వరి నాలుగు రోజుల పాటు పర్యటించనున్నారు. అందుకోసం బుధవారం ఆమె కుప్పం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. కుప్పం, శాంతిపురం, గుడిపల్లి, రామకుప్పం మండలాల్లో నారా భువనేశ్వరి పర్యటించనున్నారు.

## మావోయిస్టు అగ్రనేతల
## ఆచూకీపై హైకోర్టులో పిటిషన్



**అమరావతి, నవంబర్ 20:** మావోయిస్టుల ఆచూకీ విషయంలో ఏపీ హైకోర్టులో దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై (గురువారం) విచారణ జరిగింది. మావోయిస్టు అగ్రనేతలు దేవజీ, మల్లా రాజిరెడ్డిలను కోర్టులో హాజరుపర్చేలా పోలీసులను ఆదేశించాలంటూ హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలైంది. రాజిరెడ్డి కుమార్తె స్నేహ లత, దేవజీ సోదరుడు ఈ పిటిషన్‌ను దాఖలు చేయగా.. ఈరోజు న్యాయస్థానంలో విచారణ జరిగింది. వారు ఇరువురు తమ వద్ద లేరని హైకోర్టుకు పోలీసులు నివేదించారు. అరెస్ట్ చేసిన మావోయిస్టులను సంబంధిత మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చామని వివరణ ఇచ్చారు.వారు ఇరువురు పోలీసులు వద్ద ఉన్నారనేందుకు ఆధారాలను కోర్టు ముందు ఉంచాలని పిటిషనర్లకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. మావోయిస్టు కీలక నేతలు తమ అధీనంలో ఉన్నారని పోలీసులు ప్రెస్ స్టేట్‌మెంట్ ఇచ్చారని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ప్రెస్ స్టేట్‌మెంట్‌ను కోర్టు ముందు ఉంచుతామని పిటిషనర్ వెల్లడించారు. ఈ క్రమంలో వ్యాజ్యంపై విచారణను హైకోర్టు (శుక్రవారాని)కి వాయిదా వేసింది.

## తిరుమల శ్రీవారి భక్తులు వాళ్లకు
## డబ్బులు ఇవ్వొద్దు హెచ్చరించిన టీటీడీ



**తిరుమల:** శ్రీవారి భక్తుల్ని టీటీడీ అలర్ట్ చేసింది.. విరాళాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు హెచ్చరించారు. ఈ మేరకు టీటీడీ ఒక ప్రకటనను విడుదల చేసింది. 'తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్న సంస్థలకు ఎట్టి పరిస్థితుల్లోనూ శ్రీవారి భక్తులు విరాళం ఇవ్వొద్దు. అంతేకాదు భక్తులు పేర్లతో వ్యవహరిస్తున్న కొందరు వ్యక్తులు తిరుమల, తిరుపతి, తిరుచానూరు ప్రాంతాలను పుణ్యక్షేత్రాలుగా ప్రకటించేందుకు నవంబర్ 29న ఒక కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తప్పుడు ప్రచారం చేస్తూ మోసపూరిత చర్యలతో విరాళాలు సేకరించేందుకు భక్తులను తప్పుదారి పట్టిస్తున్నారని మా దృష్టికి వచ్చింది. ఈ విధమైన అనుమానాస్పద సంస్థలకు విరాళాలు ఇవ్వకుండా, వారి వలలో పడకుండా భక్తులు అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తిరుమల పవిత్రతను కాపాడేందుకు, భక్తుల విశ్వాసం నిలబెట్టేందుకు కావాల్సిన అన్ని చర్యలు తీసుకుంటున్నాము' అని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు.తిరుచానూరు పద్మావతి కార్తీక బ్రహ్మోత్సవాలు తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన గురువారం ఉదయం కల్పవృక్ష వాహనంపై శ్రీ మురళీకృష్ణ అలంకారంలో శ్రీ పద్మావతి అమ్మవారు భక్తులకు అభయమిచ్చారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల గోష్టితో అమ్మవారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ, చిరుజల్లుల మధ్య వాహనసేవ కోలాహలంగా జరిగింది.పాలక డలిని అమృతం కోసం మథించిన వేళ లక్ష్మీదేవికి తోబుట్టువైంది కల్పవృక్షం. ఆకలిదప్పుల్ని తొలగించి, పూర్వ జన్మస్మరణను ప్రసాదించే ఈ ఉదార దేవతావృక్షం అన్ని కోరికలనూ తీరుస్తుంది. ఖడ్గాన్ని, యోగదండాన్ని ధరించే గోపకిశోరుడిలా గోసంపదను పరిరక్షించే మంగళదేవత అలమేలుమంగ. మంగమ్మ పాదాలు కల్పతరువు చిగురును తలపిస్తున్నాయని అన్నమయ్య కీర్తించాడు. కోర్కెలను ఈడేర్చే కల్పవృక్షంపై విహరి స్తున్న అలమేలుమంగ ఆశ్రితభక్తులకు లేముల్ని తొలగించే పరిపూర్ణశక్తి. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వీ వీరబ్రహ్మం, సీవీఎస్వో కేవీ మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, అర్చకులు బాబుస్వామి, అర్చకులు , ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొ న్నారు.సింహ వాహనంపై పద్మావతి అమ్మవారు తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక కార్తీక బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవ రోజు బుధవారం రాత్రి సింహ వాహనంపై యోగనరసింహుడి అలంకారంలో అమ్మవారు భక్తులను కటాక్షించారు. సింహం పరాక్రమానికి, శీఘ్రగమనానికి, వాహనశక్తికి ప్రతీక. అమ్మవారికి సింహం వాహనంగా సమకూరిన వేళ దుష్టశిక్షణ, శిష్టరక్షణ అవలీలగా చేస్తుంది. భగవతి పద్మావతి ఐశ్వర్యం, వీరత్వం , యశస్సు, శ్రీ (ప్రభ), జ్ఞానం, వైరాగ్యం అనే ఆరు గుణాలను భక్తులకు ప్రసాదిస్తుంది. శ్రీ వేంకటేశ్వర హృదయేశ్వరిని స్వామితో మమేకమైన శక్తిగా ధ్యానించడం సంప్రదాయం. వాహనసేవలో శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్, ఆలయ డిప్యూటీ ఈవో ఆలయ అర్చకులు బాబు స్వామి,అర్చకులు,ఇతరఅధికారులు,విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుపతికి చేరుకున్న రాష్ట్రపతి పద్మావతి
## అమ్మవారిని దర్శించుకున్న ముర్ము



**తిరుపతి :** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండు రోజుల పర్యటనలో భాగంగా గురువారం తిరుపతి కి చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక విమానంలో వచ్చిన రాష్ట్రపతికి రేణిగుంట విమానశ్రయంలో రాష్ట్ర మంత్రులు , ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆమె రోడ్డు మార్గాన తిరుచనూరులోని పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయ అధికారులు ఆమెకు ఆలయ మర్యాదల ప్రకారం స్వాగతం పలికారు. ఆలయంలో కొనసాగుతున్న కార్తిక బ్రహ్మోత్సవాల సందర్భంగా పద్మావతి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆమెను శాలువాతో సన్మానించి , తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం రాష్ట్రపతి తిరుమలకు చేరుకుని పద్మావతి గెస్ట్‌హౌజ్‌లో బస చేయనున్నారు. శుక్రవారం తిరుమలలో ముందుగా వరహాస్వామిని అనంతరం వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని తిరుగు ప్రయాణమవుతారని అధికారులు తెలిపారు.

## సుబ్బారెడ్డికి బిగుస్తున్న ఉచ్చు



హైదరాబాద్, నవంబర్ 20: శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని సిట్ అధికారుల బృందం విచారిస్తోంది. గురువారం హైదరాబాద్‌లోని వైవీ సుబ్బారెడ్డి నివాసంలోనే ఆయన్ని సిట్ అధికారులు విచారిస్తున్నారు. భోజన విరామానికి గంట సమయం ఇచ్చి.. అనంతరం మళ్లీ విచారణను చేపట్టారు. ఇప్పటికే ఈ కేసులో వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్నతోపాటు టీటీడీ మాజీ ఈవో ఏవీ ధర్మారెడ్డి పలువురు ఉన్నతాధికారులకు సిట్ అధికారులు విచారించిన సంగతి తెలిసిందే. వారిచ్చిన స్టేట్‌మెంట్ల ఆధారంగా వైవీ సుబ్బారెడ్డిని సిట్ అధికారులు విచారిస్తున్నారు.అంతేకాదు.. గతంలో సదరు అధికారులు ఇచ్చిన స్టేట్‌మెంట్లతోపాటు పలు కీలక డాక్యుమెంట్లను సైతం వైవీ సుబ్బారెడ్డి విచారణ సందర్భంగా హైదరాబాద్‌కు సిట్ అధికారులు తీసుకు వచ్చారు. వీటిని ముందు పెట్టి.. వైవీ సుబ్బారెడ్డిని సిట్ అధికారులు విచారిస్తున్నారు. తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగంపై సిట్ దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికే టీటీడీలోని పలువురు ఉన్నతాధికారులను సిట్ విచారించింది. ఈ విచారణలో వెలుగు చూసిన అంశాల ఆధారంగా టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో టీటీడీ అధికారులు చెప్పిన స్టేట్‌మెంట్లతోపాటు పలు డాక్యుమెంట్ల ఆధారంగా వైవీ సుబ్బారెడ్డికి సిట్ అధికారులు ప్రశ్నలు వేస్తున్నారు. ఈ విచారణలో వైవీ సుబ్బారెడ్డికి సంధించిన పలు ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుంటే.. ఈ డాక్యుమెంట్లతోపాటు సేట్‌మెంట్లను ఆయన ఎదుట సిట్ అధికారులు ఉంచినట్లు తెలుస్తోంది.

## జగన్ బయట ఉంటే ప్రమాదమే



**అమరావతి, నవంబర్ 20:** వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిపై టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న మరోసారి ధ్వజమెత్తారు. కోర్టుకు వెళ్తూ పెళ్లి పీటలు ఎక్కే వాడిలా బిల్డప్ ఇస్తూ జగన్ కోర్టు బోనులోకి వెళ్లారంటూ వ్యాఖ్యలు చేశారు. జగన్‌కు సిగ్గు శరం ఉందో లేదో అర్థం కావడం లేదని మండిపడ్డారు. 12 ఏళ్లుగా బెయిల్ మీద ఉండి రాష్ట్రాన్ని రాక్షస పాలనతో విధ్వంసం చేశారని విమర్శించారు. బిహార్ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పేదలకు సేవ చేసే నాయకులు వెళ్లారని... జగన్ తప్పులు చేశారు కాబట్టి కోర్టులో ఉన్నారని.. ఇదే దేవుడి స్క్రిప్ట్ అని అన్నారు. 2020లో సీఎంగా నాంపల్లి కోర్టులో హాజరు అయ్యారని.. ఈరోజు పులివెందుల ఎమ్మెల్యేగా హాజరు కావడం నిజమైన స్క్రిప్ట్ అంటూ దుయ్యబట్టారు.ఇప్పటివరకు న్యాయస్థానాలకు రాకుండా కుంటి సాకులతో వాయిదాలు వేయించారని మండిపడ్డారు. ప్రజల కోసం వచ్చినట్లు రూట్ మ్యాప్‌లు ఇచ్చి కోర్టుకు వెళ్లడం హాస్యాస్పదమన్నారు. కోర్టుకు వచ్చే టైమ్ కూడా జగనే చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. న్యాయ వ్యవస్థనూ జగన్ అపహాస్యం చేస్తున్నారని విమర్శించారు. జగన్‌లా చంద్రబాబు ఎప్పుడూ అవినీతి కేసులపై జైలుకు వెళ్లలేదన్నారు. చంద్రబాబును అరెస్ట్ చేస్తే 110 దేశాల్లో ఆయన కోసం ఆందోళనలు చేశారని... అదీ బాబు ట్రాక్ అంటూ చెప్పుకొచ్చారు.జగన్ సీఎంగా ఉన్నా, ప్రతిపక్షంగా ఉన్నా, ప్రజలను భయభ్రాంతులను గురి చేస్తున్నారని మండిపడ్డారు.

# దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్ హార్దిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రా దూరం



దక్షిణాఫ్రికాతో జరిగే వన్డే సిరీస్‌కు సీనియర్ ఆల్‌రౌండర్ హార్దిక్ ప్యాండా, ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉంది. ఇరుజట్ల మధ్య మూడు మ్యాచుల సిరీస్ నవంబర్ 30న ప్రారంభం కానున్నది. గాయం కారణంగా హార్దిక్ కొంతకాలంగా క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగే వన్డే సిరీస్‌లో పాల్గొనే అవకాశం లేదు. ప్రస్తుతం హార్దిక్ టీ20 క్రికెట్‌పై దృష్టి సారించినట్లుగా భావిస్తున్నారు. ప్రీమియర్ ఫాస్ట్ బౌలర్ల పనిభారాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ వన్డే సిరీస్ నుంచి బుమ్రాకు విశ్రాంతినిచ్చే అవకాశం ఉంది. సెప్టెంబర్‌లో జరిగిన ఆసియా కప్ సందర్భంగా హార్దిక్ గాయం కారణంగా పాకిస్తాన్‌తో జరిగే ఫైనల్‌లో ఆడలేకపోయాడు. హార్దిక్ గాయం నుంచి కోలుకుంటున్నాడు. ఈ తరుణంలో నేరుగా మళ్లీ 50 ఓవర్ల క్రికెట్ ఆడడం ప్రమాదకరమయ్యే అవకాశం ఉంది. హార్దిక్ టీ20 ప్రపంచకప్‌పై దృష్టి సారించాడు. తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకునేందుకు హార్దిక్ మొదట సయ్యద్ ముస్తాఖ్ అలీ ట్రోఫీలో బరోడా తరఫున బరిలోకి దిగనున్నాడు. ఆ తర్వాత దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్‌తో జరిగే టీ20 సిరీస్‌లో బరిలోకి దిగనున్నాడు. న్యూజిలాండ్‌తో భారత్ మూడు వన్డేలు సైతం ఆడుతుంది. ఐపీఎల్ తర్వాత సీనియర్ ప్లేయర్లు 2027 వన్డే ప్రపంచకప్‌పై దృష్టి సారించనున్నారు. ఇదిలా ఉండగా.. ఈ నెల 22 నుంచి దక్షిణాఫ్రికాతో జరుగనున్న రెండో టెస్ట్ కోసం భారత జట్టు గౌహతికి చేరుకుంది. రెండు మ్యాచుల సిరీస్‌లో ప్రస్తుతం భారత్ 0-1 తేడాతో వెనుకపడింది. సిరీస్‌ను సమయం చేయాలని భావిస్తుంది. అయితే, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గాయపడడం టీమిండియాను కలవరపెడుతున్నది. రెండో మ్యాచ్‌కు అందుబాటులో ఉంటాడా? లేదా? అన్నదాంట్లో స్పష్టత లేదు.

# పిచ్‌ను మార్చేసి, ఆటగాళ్లపై నిందలెందుకు గంభీర్ ఏకిపారేసిన కోహ్లీ ఫ్రెండ్



కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన మొదటి టెస్టులో దక్షిణాఫ్రికా చేతిలో భారత్ ఓటమి పాలవడంతో, చాలా మంది అభిమానులు, మాజీ ఆటగాళ్లు అక్కడి పిచ్‌ను తీవ్రంగా విమర్శించారు. ఈ పిచ్‌పై అసమాన బౌన్స్ ఉండటం పేసర్లకు లాభించగా, స్పిన్నర్లకు కూడా బంతి అనుకూలించింది. ఈ మ్యాచ్‌లో పర్యాటక జట్టు బౌలర్ సైమన్ హార్మర్ 8 వికెట్లు తీసి దక్షిణాఫ్రికా 30 పరుగుల తేడాతో గెలవడంలో కీలక పాత్ర పోషించారు. మ్యాచ్ అనంతరం టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పిచ్‌ను సమర్థించారు. బ్యాటర్లు డిఫెన్సివ్ విధానంతో ఆడి ఉంటే పరుగులు సాధించగలిగేవారని ఆయన అభిప్రాయపడ్డారు. పిచ్‌పై గంభీర్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, మాజీ దక్షిణాఫ్రికా క్రికెటర్ ఏబీ డివిలియర్స్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కోల్‌కతాలో భారత జట్టు పేలవ ప్రదర్శనను గంభీర్ పరోక్షంగా విమర్శిస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. తన యూట్యూబ్ ఛానెల్‌లో డివిలియర్స్ మాట్లాడుతూ, "నేను కళ్లు మూసి తెరిచేలోపే టెస్ట్ మ్యాచ్ ముగిసింది. 'మాకు కావాల్సిన వికెట్ ఇదే' అని కోచ్ గంభీర్ అంటున్నారు. ఇవి చాలా ఆసక్తికరమైన వ్యాఖ్యలు. బహుశా ఆయన ఆటగాళ్లపై అసహనం వ్యక్తం చేస్తున్నారేమో.. 'మనం సిద్ధం చేసుకున్న పిచ్ ఇదే కదా, మరి ఎందుకు రాణించలేకపోయాం?' అని అడుగుతున్నట్లుగా ఉంది" అని అన్నారు. "గత మూడు నుంచి ఐదేళ్లుగా భారత్‌లో ఒక ఆసక్తికరమైన ధోరణి కనిపిస్తోంది. సొంతగడ్డపై భారత్‌ను ఓడించడం చాలా కష్టమనే విషయం అందరికీ తెలిసిందే, కానీ గత కొన్నేళ్లుగా పరిస్థితులు మారుతున్నాయి" అంటూ చెప్పుకొచ్చాడు. "భారత్‌కు కొన్ని ఆందోళనలు ఉన్నాయి. వారు స్వదేశంలో నాలుగు మ్యాచ్‌లు ఓడిపోయారు, ఇది గతంలో ఎన్నడూ లేనిది. ఇక్కడ అసలు ఏం జరుగుతోంది? భారత ఆటగాళ్లు స్పిన్ ఆడటంలో వెనుకబడ్డారా? నేనలా అనుకోను. ప్రత్యర్థి జట్లు ఇప్పుడు మెరుగ్గా సన్నద్ధమవుతున్నాయి, అక్కడి పరిస్థితులను బాగా అర్థం చేసుకుంటున్నాయి," అని డివిలియర్స్ చెప్పుకొచ్చారు. మొదటి టెస్టులోని పిచ్ మొదట సాధారణ ఉపఖండపు ట్రాక్‌లానే కనిపించింది. మొదటి రెండు రోజులు బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుందని అనిపించింది. కానీ మొదటి రోజు రెండో అర్ధభాగంలోనే పిచ్ పైపొర దెబ్బతినడం మొదలైంది. ఇక రెండో రోజుకి బ్యాటర్లు ఆడటం దాదాపు అసాధ్యంగా మారింది. సిరీస్‌లో భాగంగా రెండో టెస్టు నవంబర్ 22న ప్రారంభం కానుంది, ఇందులో విజయం సాధించాలని భారత్ భావిస్తోంది.

# చరిత్ర సృష్టించిన బంగ్లాదేశ్ వెటరన్ ముష్ఫికర్ రహీమ్



బంగ్లాదేశ్ వెటర్ ప్లేయర్ రహీమ్ చరిత్ర సృష్టించాడు. గురువారం ఢాకాలోని షేర్ బంగ్లా నేషనల్ స్టేడియంలో ఐర్లాండ్‌తో జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్‌లో ముష్ఫికర్ తన టెస్ట్ కెరీర్‌లో 13వ సెంచరీ చేశాడు. కెరీర్‌లో 100వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడుతూ.. సెంచరీ చేసిన 11వ ప్లేయర్‌గా నిలిచాడు. ఈ ఘనత సాధించిన కొంత మంది దిగ్గజ బ్యాట్స్‌మెన్ సరన స్పెషల్ టెస్ట్ క్లబ్‌లో చేరాడు. ఇంగ్లండ్‌కు చెందిన కాలిన్ కౌడ్రీ తన 100వ టెస్ట్‌లో సెంచరీ చేసిన తొలి బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. 1986లో బర్మింగ్‌హామ్ టెస్ట్‌లో యాషెస్ సిరీస్‌లో ఆస్ట్రేలియాపై ఈ ఘనత సాధించాడు. పాక్‌కు చెందిన జావెద్ మియాందాద్ 1989లో ఈ క్లబ్‌లో చేరిన తొలి ఆసియా బ్యాట్స్‌మెన్‌గా రికార్డులకెక్కాడు. ఆస్ట్రేలియా దిగ్గజ బ్యాట్స్‌మెన్ రికీ పాంటింగ్ 2006లో దక్షిణాఫ్రికాతో సిడ్నీ టెస్ట్‌లో తన 100వ టెస్ట్‌లో డబుల్ సెంచరీ సాధించిన తొలి బ్యాట్స్‌మెన్‌గా రికార్డును నెలకొల్పాడు. ఇక డేవిడ్ వార్నర్ 2022 డిసెంబర్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన తన వందో టెస్ట్‌లో డుబల్ సెంచరీ చేసిన తొలి క్రికెటర్‌గా ఘనతకెక్కాడు. ఇదిలా ఉండగా.. ఢాకాలో జరిగిన రెండో టెస్ట్ ప్రారంభానికి ముందు ముష్ఫికర్ రహీమ్‌ను ఈ ఘనత సాధించినందుకు బీసీబీ సత్కరించింది. ఈ సందర్భంగా రెండు జెర్సీలను బహూకరించారు. తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్ టెస్ట్ సహచరులు సంతకం చేసింది కాగా.. రెండోది ప్రస్తుత టెస్ట్ టీమ్ సభ్యులు సంతకాలు చేశారు. ఆ తర్వాత 100వ నెంబర్ ఉన్న క్యాప్‌తో పాటు జ్ఞాపికను అందించింది. 38 సంవత్సరాలు ముష్ఫికర్ రహీమ్ టెస్ట్ కెరీర్‌కు ముగింపు పలికే లేదని బీసీబీ క్రికెట్ ఆపరేషన్స్ ఛైర్మన్ నజ్ముల్ అబేదిన్ స్పష్టం చేశారు.

# సెకండ్ హ్యాండ్‌లో కారు కొనాలని అనుకుంటున్నారా



చాలా మంది సెకండ్ హ్యాండ్ కారు కొనుగోలు చేస్తూ ఉంటారు. తక్కువ ధరకు వచ్చేస్తోందని, సరిగ్గా చెక్ చేసుకోకుండా తీసుకుంటారు. కానీ కొన్నిసార్లు అలా కొని తీవ్రంగా నష్టపోతారు. కొత్త కార్ల కంటే సెకండ్ హ్యాండ్ కార్లు మోసానికి గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే అమ్మేవారు తరచుగా కారు వాస్తవ స్థితి, సేవా చరిత్ర, ప్రమాదాల గురించి నిజాలు చెప్పరు. దీని వలన కొనుగోలుదారులు తరువాత ఖరీదైన రిపేర్లు చేయించుకోవాల్సి వస్తుంది. కాబట్టి మీరు కూడా సెకండ్ హ్యాండ్‌లో కారు కొనాలని అనుకుంటూ ఉంటే ఈ విషయాలు తప్పక తెలుసుకోండి. ఉపయోగించిన కారును కొనుగోలు చేసేటప్పుడు అతి ముఖ్యమైన విషయం దాని భౌతిక తనిఖీ. ముందుగా కారు ఎంత పాతదో, ఈ సమయంలో అది ఏవైనా పెద్ద లేదా చిన్న ప్రమాదాలకు గురైందో లేదో నిర్ణయించండి. యజమానులు తరచుగా వాస్తవ సమాచారాన్ని దాచిపెడతారు, కాబట్టి కారును మీరే తనిఖీ చేసుకోవడం చాలా ముఖ్యం. శరీరంపై డెంట్లు, గీతలు, తిరిగి పెయింట్ చేయడం, తుప్పు పట్టడం, ప్యానెల్ భర్తీ సంకేతాల కోసం జాగ్రత్తగా చూడండి. అలాగే కారు లోపల సీట్లు, డ్యాష్‌బోర్డ్, స్టీరింగ్, నేల ప్రాంతం పరిస్థితిని తనిఖీ చేయండి. కారు ఓడోమీటర్ రీడింగ్ తారుమారు చేయబడిందో లేదో తనిఖీ చేయడం కూడా ముఖ్యం. ఉపయోగించిన కారును కొనుగోలు చేసేటప్పుడు అతి ముఖ్యమైన విషయం దాని భౌతిక తనిఖీ. ముందుగా కారు ఎంత పాతదో, ఈ సమయంలో అది ఏవైనా పెద్ద లేదా చిన్న ప్రమాదాలకు గురైందో లేదో నిర్ణయించండి. యజమానులు తరచుగా వాస్తవ సమాచారాన్ని దాచిపెడతారు, కాబట్టి కారును మీరే తనిఖీ చేసుకోవడం చాలా ముఖ్యం. శరీరంపై డెంట్లు, గీతలు, తిరిగి పెయింట్ చేయడం, తుప్పు పట్టడం, ప్యానెల్ భర్తీ సంకేతాల కోసం జాగ్రత్తగా చూడండి. అలాగే కారు లోపల సీట్లు, డ్యాష్‌బోర్డ్, స్టీరింగ్, నేల ప్రాంతం పరిస్థితిని బయటి నుండి కారు ఎంత ఆకట్టుకునేలా కనిపించినా, టెస్ట్ డ్రైవ్ చేయకుండా కారు కొనొద్దు. టెస్ట్ డ్రైవ్ సమయంలో ఇంజిన్ సౌండ్, పికప్, యాక్సిలరేషన్, బ్రేకింగ్, స్మూత్ గేర్ షిఫ్టింగ్‌ను చెక్ చేయండి. ఏదైనా పొగ లేదా వైబ్రేషన్‌ల కోసం తనిఖీ చేయండి. కారు సస్పెన్షన్, టైర్ బ్యాలెన్స్, స్టీరింగ్ నియంత్రణను కూడా టెస్ట్ డ్రైవ్ ద్వారా అంచనా వేయవచ్చు. కారు లక్షణాలను క్షుణ్ణంగా పరిశీలించడం చాలా ముఖ్యం. పవర్ విండోస్, ఏసీ, హీటర్, మ్యూజిక్ సిస్టమ్, వెనుక కెమెరా, ఇండికేటర్లు, వైపర్లు, హెడ్‌లైట్లు, ఫాగ్ లైట్లు మొదలైనవి సరిగ్గా పనిచేస్తున్నాయని నిర్ధారించుకోండి. నీరు ప్రవేశించిన లేదా వరదలు వచ్చిన సంకేతాలను చూపించే కారును కొనకుండా ఉండండి, ఎందుకంటే అలాంటి కార్లు తరువాత గణనీయమైన నిర్వహణ ఖర్చులకు దారితీయవచ్చు. బయటి నుండి కారు ఎంత ఆకట్టుకునేలా కనిపించినా, టెస్ట్ డ్రైవ్ చేయకుండా కారు కొనొద్దు. టెస్ట్ డ్రైవ్ సమయంలో ఇంజిన్ సౌండ్, పికప్, యాక్సిలరేషన్, బ్రేకింగ్, స్మూత్ గేర్ షిఫ్టింగ్‌ను చెక్ చేయండి. ఏదైనా పొగ లేదా వైబ్రేషన్‌ల కోసం తనిఖీ చేయండి. కారు సస్పెన్షన్, టైర్ బ్యాలెన్స్, స్టీరింగ్ నియంత్రణను కూడా టెస్ట్ డ్రైవ్ ద్వారా అంచనా వేయవచ్చు. కారు లక్షణాలను క్షుణ్ణంగా పరిశీలించడం చాలా ముఖ్యం. పవర్ విండోస్, ఏసీ, హీటర్, మ్యూజిక్ సిస్టమ్, వెనుక కెమెరా, ఇండికేటర్లు, వైపర్లు, హెడ్‌లైట్లు, ఫాగ్ లైట్లు మొదలైనవి సరిగ్గా పనిచేస్తున్నాయని నిర్ధారించుకోండి. నీరు ప్రవేశించిన లేదా వరదలు వచ్చిన సంకేతాలను చూపించే కారును కొనకుండా ఉండండి, ఎందుకంటే అలాంటి కార్లు తరువాత గణనీయమైన నిర్వహణ ఖర్చులకు దారితీయవచ్చు. మీరు ఉపయోగించిన కారు టైర్లు, బ్యాటరీ పరిస్థితి మీ ఆర్థిక పరిస్థితులపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. అరిగిపోయిన లేదా అరిగిపోయిన టైర్లను మార్చడం చాలా ఖరీదైనది కావచ్చు, కాబట్టి టైర్ల ట్రెడ్ లోతు, పగుళ్లు, వయస్సును తనిఖీ చేయండి. బ్రేక్ పెడల్ నొక్కడం ద్వారా బ్రేకింగ్ ప్రతిస్పందనను తనిఖీ చేయండి. అలాగే కారు బ్యాటరీ ఎప్పుడు మార్చబడింది, అది ఎలా పనిచేస్తుందో అడగండి, ఎందుకంటే బలహీనమైన బ్యాటరీ రోడ్డుపై సమస్యలను కలిగిస్తుంది. మీరు ఉపయోగించిన కారు టైర్లు, బ్యాటరీ పరిస్థితి మీ ఆర్థిక పరిస్థితులపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. అరిగిపోయిన లేదా అరిగిపోయిన టైర్లను మార్చడం చాలా ఖరీదైనది కావచ్చు, కాబట్టి టైర్ల ట్రెడ్ లోతు, పగుళ్లు, వయస్సును తనిఖీ చేయండి. బ్రేక్ పెడల్ నొక్కడం ద్వారా బ్రేకింగ్ ప్రతిస్పందనను తనిఖీ చేయండి. అలాగే కారు బ్యాటరీ ఎప్పుడు మార్చబడింది, అది ఎలా పనిచేస్తుందో అడగండి, ఎందుకంటే బలహీనమైన బ్యాటరీ రోడ్డుపై సమస్యలను కలిగిస్తుంది. లోని నంబర్‌తో ఛాసిస్ నంబర్, ఇంజిన్ నంబర్‌ను సరిపోల్చండి. కారుకు ఆవర్తన నిర్వహణ జరిగిందా లేదా అని సర్వీస్ రికార్డులు సూచిస్తాయి. కారుపై ఎటువంటి రుణాలు లేదా ఇన్‌వాయిస్‌లు లేవని నిర్ధారించుకోండి. పేరు బదిలీ సమయంలో అన్ని ఫారమ్‌లు, సరిగ్గా పూరించబడ్డాయని నిర్ధారించుకోండి. లోని నంబర్‌తో ఛాసిస్ నంబర్, ఇంజిన్ నంబర్‌ను సరిపోల్చండి. కారుకు ఆవర్తన నిర్వహణ జరిగిందా లేదా అని సర్వీస్ రికార్డులు సూచిస్తాయి. కారుపై ఎటువంటి రుణాలు లేదా ఇన్‌వాయిస్‌లు లేవని నిర్ధారించుకోండి. పేరు బదిలీ సమయంలో అన్ని ఫారమ్‌లు,లు సరిగ్గా పూరించబడ్డాయని నిర్ధారించుకోండి.

# మళ్లీ తగ్గిన బంగారం, వెండి ధరలు



భారీగా పెరిగిన బంగారం ధరలు క్రమంగా దిగివస్తున్నాయి.. ఏకంగా లక్షా 30 వేల మార్క్ దాటి పరుగులు పెట్టిన ధరలు.. ఆ తర్వాత 10 వేల వరకు తగ్గాయి.. ఈ క్రమంలోనే.. మళ్లీ తగ్గినట్లే తగ్గి.. పెరిగాయి.. అయితే.. వారం నుంచి అంతర్జాతీయంగా బంగారం ధరలు తగ్గుతుండటంతో.. దేశీయంగా కూడా గోల్డ్ ధరలు తగ్గుతున్నాయి.. గత వారం రోజుల్లోనే.. బంగారం పది గ్రాములపై రూ.5 వేల వరకు ధర తగ్గింది.. బుధవారం పెరిగిన బంగారం, వెండి ధరలు.. గురువారం తగ్గాయి.. బంగారం 10 గ్రాములపై రూ.170 వరకు తగ్గగా.. వెండి కిలోపై రూ.3వేల వరకు ధర తగ్గింది. అయితే.. ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న పరిణామాల ప్రకారం.. పసిడి, వెండి ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని బులియన్ మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు..పలు వెబ్‌సైట్ల ఆధారంగా.. గురువారం (నవంబర్ 20 2025) ఉదయం వరకు నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా బంగారం, వెండి రేట్లు ఈ కింది విధంగా ఉన్నాయి. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములపై రూ.170 మేర ధర తగ్గి రూ.1,24,690 గా ఉంది. 22 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాములపై రూ.150 మేర ధర తగ్గి రూ.1,14,300 గా ఉంది. వెండి కిలోపై రూ.5వేల మేర ధర తగ్గి రూ.1,65,000 లుగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరలు ఇలా. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగార ధర రూ.1,24,690 ఉంటే.. 22 క్యారెట్ల 10గ్రాముల ధర రూ.1,14,300 ఉంది.. కిలో వెండి ధర రూ.1,73,000 ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,24,690, 22 క్యారెట్ల ధర రూ.1,14,300 గా ఉంది. కిలో వెండి ధర రూ.1,73,000 లుగా ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,24,840 లు ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,14,450 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,65,000 లుగా ఉంది. ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,24,690 లు ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,14,300 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,65,000 లుగా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,25,460 లు ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,15,000 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,73,000 లుగా ఉంది. కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

# రాణిస్తున్న ఐటీ స్టాక్స్ దేశీయు సూచీలకు లాభాలు




అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలకు తోడు, ఐటీ రంగ సూచీలు ఆకర్షణీయంగా ఉండడంతో మదుపర్లు పాజిటివ్‌గా ఉడండం సూచీలకు కలిసి వస్తోంది. ముఖ్యంగా హెవీ వెయిట్ షేర్లలో కొనుగోళ్లు సూచీలను ముందుకు నడిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సెన్సెక్స్, నిఫ్టీ ప్రస్తుతం లభాల్లో కదలాడుతున్నాయి. అయితే బ్యాంకింగ్ సెక్టార్ మాత్రం నష్టాలను కొనసాగిస్తోందిగత సెషన్ ముగింపు (85, 186)తో పోల్చుకుంటే గురువారం ఉదయం దాదాపు 300 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ లాభాల జోరును కొనసాగిస్తోంది. ఆరంభంలో కనిపించిన జోష్ కాస్త తగ్గినప్పటికీ సెన్సెక్స్ లాభాల్లోనే ఉంది. ప్రస్తుతం ఉదయం 10:30 గంటల సమయంలో సెన్సెక్స్ 213 పాయింట్ల లాభంతో 85, 399 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 66 పాయింట్ల లాభంతో 26, 119 వద్ద కొనసాగుతోంది సెన్సెక్స్‌లో క్యామ్స్, సీడీఎస్ఎల్, హిటాచీ ఎనర్జీ, హీరో మోటోకార్ప్, కమిన్స్ మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి . బయోకాన్, వోడాఫోన్ ఐడియా, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, డెలివరీ, ఎన్ఎమ్‌డీసీ మొదలైన షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 230 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 60 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 88.73గా ఉంది.

# నా ఫ్యామిలీలో ఒకరు డిజిటల్ అరెస్ట్ అయ్యారు



అక్కినేని నాగార్జున.. నాగేశ్వరరావు నట వారసుడిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి స్టార్ హీరోగా ఎదిగారు. సినిమాల్లో హీరోగానే కాకుండా నిర్మాతగా, స్టూడియో అధినేతగా, బిజినెస్ మ్యాన్‌గా పాపులారిటీ తెచ్చుకున్నారు. తాజాగా ఆయన చేసిన కామెంట్లు ఇండస్ట్రీలోనే కాకుండా వ్యాపారాలు చేసే వారిని కూడా టెన్షన్ పడేలా చేస్తున్నాయి.టాలీవుడ్ పరిశ్రమను ఏళ్లుగా పట్టిపీడిస్తున్న పైరసీ భూతానికి చెక్? పెట్టారు తెలంగాణ పోలీసులు. ప్రముఖ పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడిని అరెస్టు చేశారు. 2019 నుంచి ఆపరేట్ అవుతున్న ఈ సైట్, బాలీవుడ్, టాలీవుడ్, హాలీవుడ్ సినిమాలతో పాటు %ుు% కంటెంట్‌ను అప్‌లోడ్ చేసి, పెద్ద మొత్తంలో డబ్బు సంపాదించింది. హార్డ్ డిస్కుల్లో 21,000 మూవీలు, 50 లక్షల మంది యూజర్ల పర్సనల్ డేటా దొంగిలించినట్టు గుర్తించారు.గ్యాంబ్లింగ్ యాడ్స్ ద్వారా రూ.20 కోట్ల సంపాదనలో రూ.3 కోట్లు సీజ్ చేసి మిగిలిన ఖాతాలు ఫ్రీజ్ చేశారు.ఐబొమ్మ నిర్వాహకుడు ఫ్రాన్స్, కరీబియన్ దేశాల నుంచి 65 మిర్రర్ సైట్లు, 900కి పైగా వెబ్‌సైట్లు ఆపరేట్ చేశాడు. థియేటర్లలో సీక్రెట్‌గా ఫిల్మింగ్ చేసి, క్రిప్టోకరెన్సీల ద్వారా డబ్బులు సంపాదించాడు. ఫ్లాట్లు కొనుగోలు చేశాడు. అరెస్టు తర్వాత విచారణలో, యూరప్, ఆసియా, కరీబియన్‌లోని ఆపరేటర్ల నెట్‌వర్క్‌ను ఉపయోగించినట్టు ఒప్పుకున్నాడు.సెప్టెంబర్ 2025లో ఐదుగురు ఆపరేటర్ల అరెస్టు తర్వాత కూడా, నిర్వాహకుడు పోలీసును చాలెంజ్ చేసి, 'క్యాచ్ మీ ఇఫ్ యు క్యాన్' అని సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. కానీ, డివోర్స్ కోసం ఫ్రాన్స్ నుంచి హైదరాబాద్ వచ్చిన వెంటనే అరెస్ట్ అయ్యాడు. భార్య ఇచ్చిన లీక్‌తో పోలీసులకు క్లూ వచ్చినట్లు సమాచారం.ఈ అరెస్టును టాలీవుడ్ సెలబ్రిటీలు ఘనంగా స్వాగతం పలికారు. చిరంజీవి, నాగార్జున, ఎస్ఎస్ రాజమౌళి, దిల్ రాజు, సురేష్ బాబు సజ్జనార్‌తో సమావేశమై, పోలీసుల చర్యలను ప్రశంసించారు. చిరంజీవి మాట్లాడుతూ.. 'పైరసీ వల్ల 'గేమ్ చేంజర్', '%నా+%', 'తండేల్', 'కింగ్‌డమ్' సినిమాలు బాక్సాఫీస్‌లో నష్టపోయాయి. రవి పోలీసులను ఓపెన్‌గా చాలెంజ్ చేయడం దారుణం. ఇది ఇండస్ట్రీకి గొప్ప రిలీఫ్' అన్నారు. రాజమౌళి మాట్లాడుతూ.. 'పైరసీ సైట్లు ట్రాప్. మీ డేటా దొంగిలించి, ఫైనాన్షియల్ ఫ్రాడ్‌కు గురిచేస్తాయి' అని హెచ్చరించారు.ఈ క్రమంలో నాగార్జున చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. 'నా కుటుంబ సభ్యులు 6-7 నెలల క్రితం రెండు రోజులు 'డిజిటల్ అరెస్ట్'కు గురయ్యారు. సైబర్ ఫ్రాడ్‌స్టర్లు ఫేక్ మూవీ లింక్‌ల ద్వారా డేటా తీసుకుని, డిజిటల్ 'అరెస్ట్' అని భయపెట్టి డబ్బు డిమాండ్ చేశారు' అని సంచలన కామెంట్లు చేశారు.డిజిటల్ అరెస్టైంది శోభిత ధూళిపాళ గురించి అంటూ రూమర్లకు దారితీసింది. ఆమె సోషల్ మీడియాలో ఇనాక్టివ్‌గా ఉండటంతో, నెటిజన్లు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. నాగార్జున క్లారిటీ ఇవ్వకపోవటంతో ఆ వార్త వైరల్ అయ్యింది. అయితే, ఈ కేసు టాలీవుడ్‌కు మాత్రమే కాదు, భారతీయ సినిమా పరిశ్రమకు పాఠం. సినిమా లింకులతో ప్రజల ఆర్థిక నష్టాలు, ప్రాణాలు కూడా పోతున్నాయి. ప్రజలు ఇకనైనా అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యం.

# నయనతారకు అందుకే అంత డిమాండ్



నయనతార.. ఈ పేరు సౌత్ ఇండియన్ ఇండస్ట్రీలో ఒక సంచలనం. కేవలం దక్షిణాదిలోనే కాదు.. దేశవ్యాప్తంగా ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్న ఈ లేడీ సూపర్ స్టార్.. తన కెరీర్‌లో ఒక పీక్ చూస్తుందిప్పుడు. ప్రత్యేకించి సీనియర్ హీరోలకు జోడీగా నటించడంలో ఆమెకు తిరుగులేదనే చెప్పాలి. ఒకప్పుడు సీనియర్ హీరోలు కొత్త హీరోయిన్లతో జత కట్టేవాళ్లు.. కానీ ఇప్పుడు వాళ్ళ కెరీర్ గ్రాఫ్, వాళ్ళ వయసుకు తగ్గ జోడీగా నయనతార మాత్రమే ఏకైక ఆప్షన్‌గా మారిపోయింది.నయనతార.. ఈ పేరు సౌత్ ఇండియన్ ఇండస్ట్రీలో ఒక సంచలనం. కేవలం దక్షిణాదిలోనే కాదు.. దేశవ్యాప్తంగా ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్న ఈ లేడీ సూపర్ స్టార్.. తన కెరీర్‌లో ఒక పీక్ చూస్తుందిప్పుడు. ప్రత్యేకించి సీనియర్ హీరోలకు జోడీగా నటించడంలో ఆమెకు తిరుగులేదనే చెప్పాలి. ఒకప్పుడు సీనియర్ హీరోలు కొత్త హీరోయిన్లతో జత కట్టేవాళ్లు.. కానీ ఇప్పుడు వాళ్ళ కెరీర్ గ్రాఫ్, వాళ్ళ వయసుకు తగ్గ జోడీగా నయనతార మాత్రమే ఏకైక ఆప్షన్‌గా మారిపోయింది. నయనతార.. ఈ పేరు సౌత్ ఇండియన్ ఇండస్ట్రీలో ఒక సంచలనం. కేవలం దక్షిణాదిలోనే కాదు.. దేశవ్యాప్తంగా ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్న ఈ లేడీ సూపర్ స్టార్.. తన కెరీర్‌లో ఒక పీక్ చూస్తుందిప్పుడు. ప్రత్యేకించి సీనియర్ హీరోలకు జోడీగా నటించడంలో ఆమెకు తిరుగులేదనే చెప్పాలి. ఒకప్పుడు సీనియర్ హీరోలు కొత్త హీరోయిన్లతో జత కట్టేవాళు.. కానీ ఇప్పుడు వాళ్ళ కెరీర్ గ్రాఫ్, వాళ్ళ వయసుకు తగ్గ జోడీగా నయనతార మాత్రమే ఏకైక ఆప్షన్‌గా మారిపోయింది.ఆమె స్క్రీన్ ప్రెజెన్స్, అనుభవం, స్టార్‌డమ్ సీనియర్ హీరోల పక్కన పర్ఫెక్ట్‌గా సెట్ అవుతున్నాయి. ఈ డిమాండ్‌తోనే ఆమె పారితోషికం కూడా ఆకాశాన్ని అంటింది. తెలుగు ఇండస్ట్రీ విషయానికొస్తే మెగాస్టార్ చిరంజీవితో వరస సినిమాలు చేస్తుంది. సైరా నరసింహారెడ్డి, గాడ్ ఫాదర్ తర్వాత.. ఇప్పుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో మన శంకరవరప్రసాద్ గారూ సినిమాలో చిరంజీవితో మరోసారి జోడీ కడుతుంది. ఆమె స్క్రీన్ ప్రెజెన్స్, అనుభవం, స్టార్‌డమ్ సీనియర్ హీరోల పక్కన పర్ఫెక్ట్‌గా సెట్ అవుతున్నాయి. ఈ డిమాండ్‌తోనే ఆమె పారితోషికం కూడా ఆకాశాన్ని అంటింది. తెలుగు ఇండస్ట్రీ విషయానికొస్తే మెగాస్టార్ చిరంజీవితో వరస సినిమాలు చేస్తుంది. సైరా నరసింహారెడ్డి, గాడ్ ఫాదర్ తర్వాత.. తమిళం, మలయాళ ఇండస్ట్రీలలో కూడా ఆమెదే పైచేయి. తమిళంలో స్టార్ హీరో అజిత్‌తో ఆమె కాంబినేషన్ సూపర్‌హిట్‌గా నిలిచింది. ఇక మలయాళంలో మమ్ముట్టి, మోహన్ లాల్ వంటి దిగ్గజ నటులకు కూడా బెస్ట్ ఆప్షన్ నయనతారే. బాలయ్యతో ఇప్పటికే సింహా, జై సింహా, శ్రీ రామరాజ్యం సినిమాల్లో నటించింది నయనతార. తమిళం, మలయాళ ఇండస్ట్రీలలో లాల్ వంటి దిగ్గజ నటులకు కూడా బెస్ట్ ఆప్షన్ నయనతారే.వాళ్ళ చిత్రాలలో ఆమె నటనకు, చేసుకుంటుంది ఈ బ్యూటీ. అందుకే ఆమె దక్షిణాదిన కదిలించలేని కోట కట్టేసుకుంది. సీనియర్ హీరోల చిత్రాలతో పాటు.. నయనతారకు మరో అరుదైన ఘనత ఉంది. వాళ్ళ చిత్రాలలో ఆమె నటనకు, స్క్రీన్ ప్రెజెన్స్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోంది. ఈ సీనియర్ హీరోలందరికీ ఆమె ఒక పర్ఫెక్ట్ మ్యాచ్‌గా నిలవడానికి ముఖ్య కారణం.. పాత్రలను ఎంచుకునే విధానం, ఆమె పర్సనాలిటీ. ఆ పాత్రలకు తగ్గట్టుగా తనను తాను మేకోవర్ చేసుకుంటుంది ఈ బ్యూటీ. అందుకే ఆమె దక్షిణాదిన కదిలించలేని కోట కట్టేసుకుంది. సీనియర్ హీరోల చిత్రాలతో పాటు.. నయనతారకు మరో అరుదైన ఘనత ఉందిఆమె హీరోయిన్ ఓరియెంటెడ్ సినిమాలకు కూడా కేరాఫ్ అడ్రస్. ఈ సినిమాలలో ఆమె తన పారితోషికాన్ని కూడా త్యాగం చేసి నటించడం..

# ఇదెక్కడి ట్విస్టు సామీ



బిగ్ బాస్ సీజన్ చివరి దశకు చేరుకుంది. మరో మూడు నాలుగు వారాల్లో ఈ సీజన్ ముగియనుంది. మరోవైపు ఇప్పుడు హౌస్ లో ఎమోషనల్ మూమెంట్స్ ప్రేక్షకులను హత్తుకుంటున్నాయి. ఫ్యామిలీ వీక్ లో భాగంగా తమ ఇంట్లో వారిని చూసి ఎమోషనల్ అవుతున్నారు. ప్రతి లెవల్లో జనాలను ఎంటర్టైన్ చేస్తూ.. ఎమోషనల్ చేస్తూ సాగుతుంది. ముఖ్యంగా ఈవారం రీతూ, డీమాన్ ఇద్దరి మధ్య ఫైట్.. సంజన ఫ్యామిలీ ఎంట్రీ.. ఇలా ఎన్నో ఇంట్రెస్టింగ్ క్షణాలు చూస్తూ అడియన్స్ సైతం ఎంజాయ్ చేస్తున్నారు. ఇదెలా ఉంటే.. అటు ఎలిమినేషన్ సమయం కూడా దగ్గరపడింది. ఈ వారం ఎవరు ఎలిమినేటర్ కాబోతున్నారనే సస్పెన్స్ కూడా నెలకొంది.బిగ్ బాస్ సీజన్ 9.. ముందు నుంచి తనూజకు ఫేవర్ చేస్తున్నారనే ప్రచారం నడుస్తుంది. ఆమె తప్పు చేసినా హోస్ట్ నాగార్జున, బిగ్ బాస్ సైతం ఆమెను ఒక్క మాట అనకపోవడం.. తనూజను ఎదురిస్తే ఇక ఆ కంటెస్టెంట్ పని అంతే అంటూ నెట్టింట మీమ్స్, ట్రోల్ జరుగుతున్నాయి. ఇక 11వ వారంలో కెప్టెన్ తనూజకే నామినేషన్ పవర్ ఇచ్చి. ఆమెకు నచ్చిన కంటెస్టెంట్స్ కు 1, 2 టోకెన్స్ ఇచ్చారు.ఈ వారం ఇమ్మాన్యుయేల్, కళ్యాణ్ పడాల, డీమాన్ పవన్, భరణి, దివ్య నిఖిత, సంజన నామినేషన్లలో ఉన్నారు. సోషల్ మీడియా ఓటింగ్ ప్రకారం అత్యధిక ఓటింగ్ తో కళ్యాణ్ టాప్ ప్లేస్ లో దూసుకుపోతున్నాడు. ఆ తర్వాత ఇమ్మాన్యుయేల్, భరణికి సైతం మంచి ఓటింగ్ వస్తుంది. కానీ డీమాన్ పవన్, దివ్య నిఖిత , సంజన డేంజర్ జోన్ లో ఉన్నట్లు సమాచారం. పదివారాల తర్వాత నామినేషన్లలోకి వచ్చిన ఇమ్మాన్యుయేల్ కు మంచి ఓటింగ్ వస్తుంది. ఈ వారం కళ్యాణ్ పడాల, భరణి, ఇమ్మాన్యుయేల్ ఇప్పటికే సేఫ్ అయినట్లు తెలుస్తోంది.కానీ ఇప్పుడు సంజన, డీమాన్, దివ్య మాత్రం డేంజర్ జోన్ లో ఉన్నారు. నిజానికి దివ్య గత వారమే ఎలిమినేటర్ కావాల్సి ఉండగా.. ఆమెను సేవ్ చేసి గౌరవ్ ను బయటకు పంపించారు. భరణితో బాండింగ్ కోసం తనూజను టార్గెట్ చేయడమే ఆమె ఆటకు మైనస్


# ఏమున్నాడ్రా బాబూ స్టైలీష్ లుక్‌లో మహేష్



సూపర్ స్టార్ మహేష్ బాబు.. ఇప్పుడు పాన్ ఇండియా లెవల్లో మారుమో గుతున్న పేరు. ప్రస్తుతం డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో వారణాసి చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. అత్యంత ప్రతిష్టా త్మకంగా తెరకెక్కిస్తున్న ఈ సినిమా పై ఇప్పటికే భారీ హైప్ నెలకొంది. ఈ క్రమంలో తాజాగా మహేష్ న్యూలుక్స్ నెట్టింట వైరలవు తున్నాయి.సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రధాన పాత్రలో డైరెక్టర్ రాజ మౌళి రూపొందిస్తున్న సినిమా వారణాసి. ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కి స్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ హైప్ నెలకొంది. ఇందులో గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా, మలయాళీ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రధాన పాత్ర లో డైరెక్టర్ రాజమౌళి రూపొందిస్తున్న సినిమా వారణాసి. ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ హైప్ నెలకొంది. ఇందులో గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా, మలయాళీ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ కీలకపాత్రలు పోషిస్తున్నారు.ఇటీవలే ఈ మూవీ టైటిల్ గ్లింప్స్ రిలీజ్ చేయగా విపరీతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రాన్ని 2027లో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే మూవీ ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు. ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్, మహేష్ ప్రచార కార్యక్రమాలు స్టార్ట్ చేశారు. ఇటీవలే ఈ మూవీ టైటిల్ గ్లింప్స్ రిలీజ్ చేయగా విపరీతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రాన్ని 2027లో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే మూవీ ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు. ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్, మహేష్ ప్రచార కార్యక్రమాలు స్టార్ట్ చేశారు.ఇదెలా ఉంటే.. తాజాగా మహేష్ బాబు న్యూలుక్ ఫోటోస్ సోషల్ మీడియాలో తెగ వైరలవుతున్నాయి. లైట్ స్కై బ్లూ టీషర్ట్.. నేవీ బ్లూ కలర్ జాకెట్ లో.. లాంగ్ హెయిర్.. గడ్డంతో అచ్చం హాలీవుడ్ హీరోలా కనిపిస్తున్నాడు మహేష్. ఇప్పుడు ప్రిన్స్ న్యూలుక్ ఫోటోస్ చూసి ఆశ్చర్యపోతున్నారు ఫ్యాన్స్. దెలా ఉంటే.. తాజాగా మహేష్ బాబు న్యూలుక్ ఫోటోస్ సోషల్ మీడియాలో తెగ వైరలవుతున్నాయి. లైట్ స్కై బ్లూ టీషర్ట్.. నేవీ బ్లూ కలర్ జాకెట్ లో.. లాంగ్ హెయిర్.. గడ్డంతో అచ్చం హాలీవుడ్ హీరోలా కనిపిస్తున్నాడు మహేష్. ఇప్పుడు ప్రిన్స్ న్యూలుక్ ఫోటోస్ చూసి ఆశ్చర్యపోతున్నారు ఫ్యాన్స్.50 ఏళ్ల వయసులో పాతికేళ్ల కుర్రాడిలా అద్భుతమైన ఫిట్‌నెస్ తోపాటు.. స్టైలీష్ లుక్ లో కనిపిస్తూ అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్నారు మహేష్. నిజానికి మహేష్ లుక్స్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. తన ఫిట్నెస్, డైట్ విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటా రు. 50 ఏళ్ల వయసులో పాతికేళ్ల కుర్రాడిలా అద్భుతమైన ఫిట్‌నెస్ తోపాటు.. స్టైలీష్ లుక్ లో కనిపిస్తూ అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్నారు మహేష్. నిజానికి మహేష్ లుక్స్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. తన ఫిట్నెస్, డైట్ విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటారు.ఇటీవల గ్లోబ్ ట్రోటర్ వేడుకలోనూ తన లుక్ పూర్తిగా రిఫ్రెష్ గా.. అందరినీ ఆకట్టుకునేలా ఉంది. లైట్ యెల్లో కలర్ ఇంటర్నల్ షర్ట్ పై బ్రౌన్ జాకెట్ వేసుకోవడం.. కంఫర్టబుల్ స్టైల్ ప్యాంట్ కాంబోలో స్క్రీన్ పైనే కాదు.. ఆఫ్ స్క్రీన్ లోనూ ఎంతో న్యాచురల్ స్టైలీష్ లుక్ లో కనిపించారు. ఇటీవల గ్లోబ్ ట్రోటర్ వేడుకలోనూ తన లుక్ పూర్తిగా రిఫ్రెష్ గా.. అందరినీ ఆకట్టుకునేలా ఉంది. లైట్ యెల్లో కలర్ ఇంటర్నల్ షర్ట్ పై బ్రౌన్ జాకెట్ వేసుకోవడం.. కంఫర్టబుల్ స్టైల్ ప్యాంట్ కాంబోలో స్క్రీన్ పైనే కాదు.. ఆఫ్ స్క్రీన్ లోనూ ఎంతో న్యాచురల్ స్టైలీష్ లుక్ లో కనిపించారు.

# వివాదాల సుడిగుండంలో రాజమౌళి

బాహుబలి, వంటి సినిమాలతో ఇండియన్ సినిమా రూపు రేఖలు మార్చేసిన దర్శకుడు రాజమౌళి. మన ఇండియన్ సినిమాకు అంతర్జాతీయ ఖ్యాతిని తీసుకొచ్చిన దర్శక ధీరుడు ఈయన. అలాంటి దర్శకుడు ప్రస్తుతం వరుస వివాదాలతో వార్తల్లో నిలుస్తున్నాడు. ఆయన సినిమాలు, పాత ట్వీట్లు, భవిష్యత్తు ప్రాజెక్టులకు సంబంధించిన అంచనాలు.. ఇవన్నీ కలిసి ఆయనను నిరంతరం చర్చల్లో ఉంచుతున్నాయి.బాహుబలి, వంటి సినిమాలతో ఇండియన్ సినిమా రూపు రేఖలు మార్చేసిన దర్శకుడు రాజమౌళి. మన ఇండియన్ సినిమాకు అంతర్జాతీయ ఖ్యాతిని తీసుకొచ్చిన దర్శక ధీరుడు ఈయన. అలాంటి దర్శకుడు ప్రస్తుతం వరుస వివాదాలతో వార్తల్లో నిలుస్తున్నాడు. ఆయన సినిమాలు, పాత ట్వీట్లు, భవిష్యత్తు ప్రాజెక్టులకు సంబంధించిన అంచనాలు.. ఇవన్నీ కలిసి ఆయనను నిరంతరం చర్చల్లో ఉంచుతున్నాయి.బాహుబలి, వంటి సినిమాలతో ఇండియన్ సినిమా రూపు రేఖలు మార్చేసిన దర్శకుడు రాజమౌళి. మన ఇండియన్ సినిమాకు అంతర్జాతీయ ఖ్యాతిని తీసుకొచ్చిన దర్శక ధీరుడు ఈయన. అలాంటి దర్శకుడు ప్రస్తుతం వరుస వివాదాలతో వార్తల్లో నిలుస్తున్నాడు. ఆయన సినిమాలు, పాత ట్వీట్లు, భవిష్యత్తు ప్రాజెక్టులకు సంబంధించిన అంచనాలు.. ఇవన్నీ కలిసి ఆయనను నిరంతరం చర్చల్లో ఉంచుతున్నాయి.ఆయన గొప్పదనం ఎంతటిదో.. ఆయన చుట్టూ అల్లుకుంటున్న వివాదాలు కూడా అంతే తీవ్రంగా ఉండడం గమనార్హం. ముఖ్యంగా పౌరాణిక అంశాలను తన కథనాల్లో వక్రీకరిస్తున్నారనే ఆరోపణలు ఆయనపై ప్రధానంగా వినిపిస్తున్నాయి. ఈ అంశాలే ఆయన సినీ ప్రయాణంలో కొత్త చిక్కులను తెచ్చిపెడుతున్నాయా అనే కోణంలో పరిశీలించాల్సిన అవసరం ఉంది. తాజా వివాదాలకు.. గతంలో ఆయన



చేసిన వ్యాఖ్యలకు సంబంధం ఉంది. ఆయన గొప్పదనం ఎంతటిదో.. ఆయన చుట్టూ అల్లుకుంటున్న వివాదాలు కూడా అంతే తీవ్రంగా ఉండడం గమనార్హం. ముఖ్యంగా పౌరాణిక అంశాలను తన కథనాల్లో వక్రీకరిస్తున్నారనే ఆరోపణలు ఆయనపై ప్రధానంగా వినిపిస్తున్నాయి. ఈ అంశాలే ఆయన సినీ ప్రయాణంలో కొత్త చిక్కులను తెచ్చిపెడుతున్నాయా అనే కోణంలో పరిశీలించాల్సిన అవసరం ఉంది. తాజా వివాదాలకు.. గతంలో ఆయన చేసిన వ్యాఖ్యలకు సంబంధం ఉంది.పుష్కరం కిందట ఆయన చేసిన ఒక పాత ట్వీట్ ఇప్పుడు వైరల్ అవుతోంది. అందులో నాకు రాముడు నచ్చడు.. శ్రీ కృష్ణుడు నాకు ఎక్కువగా నచ్చుతాడు అంటూ ఆయన చేసిన ట్వీట్ దుమారం రేపుతుంది. దీనికి తోడు మొన్న వారణాసి ఈవెంట్‌లో హనుమంతుడిపై ఆయన చేసిన వ్యాఖ్యలపై వానర సేన లాంటి హిందూ సంస్థల నుండి తీవ్ర వ్యతిరేకత వస్తుంది.పుష్కరం కిందట ఆయన చేసిన ఒక పాత ట్వీట్ ఇప్పుడు వైరల్ అవుతోంది. అందులో నాకు రాముడు నచ్చడు.. శ్రీ కృష్ణుడు నాకు ఎక్కువగా నచ్చుతాడు అంటూ ఆయన చేసిన ట్వీట్ దుమారం రేపుతుంది. దీనికి తోడు మొన్న వారణాసి ఈవెంట్‌లో హనుమంతుడిపై ఆయన చేసిన వ్యాఖ్యలపై వానర సేన లాంటి హిందూ సంస్థల నుండి తీవ్ర వ్యతిరేకత వస్తుంది.పురాణ పాత్రలను, దైవాలను అవమానపరిచే విధంగా రాజమౌళి తరచుగా మాట్లాడుతున్నారని.. ఇది భారతీయ సంస్కృతిని డీగ్రేడ్ చేయడమేనని ఈ సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఆయన ప్రతిభపై ఎవరికీ సందేహం లేకపోయినా.. వ్యక్తిగత అభిప్రాయాలు, కళాత్మక స్వేచ్ఛ పేరిట ఆయన చేస్తున్న పనుల పట్ల అభ్యంతరాలు పెరుగుతున్నాయి. రాజమౌళి కళాత్మక స్వేచ్ఛను ప్రశ్నించే విధంగా బాహుబలి చిత్రానికి సంబంధించిన ఒక అంశం కూడా వివాదాస్పదమైంది. పురాణ పాత్రలను, దైవాలను అవమానపరిచే విధంగా రాజమౌళి తరచుగా మాట్లాడుతున్నారని.. ఇది భారతీయ సంస్కృతిని డీగ్రేడ్ చేయడమేనని ఈ సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఆయన ప్రతిభపై ఎవరికీ సందేహం లేకపోయినా.. వ్యక్తిగత అభిప్రాయాలు, కళాత్మక స్వేచ్ఛ పేరిట ఆయన చేస్తున్న పనుల పట్ల అభ్యంతరాలు పెరుగుతున్నాయి. రాజమౌళి కళాత్మక స్వేచ్ఛను ప్రశ్నించే విధంగా బాహుబలి చిత్రానికి సంబంధించిన ఒక అంశం కూడా వివాదాస్పదమైంది.యానిమేషన్‌లో వస్తున్న బాహుబలి ఎటర్నల్ ట్రైలర్‌కు సంబంధించి.. రాక్షసులకి అండగా ఉన్న దేవుడిపై బాహుబలి యుద్ధం చేస్తున్నట్టుగా చూపించారని, ఇది దేవతలను కించపరచడమేనని ఆరోపణలు వచ్చాయి. అలాగే వారణాసి చిత్రంలో శివుడికి వాహనమైన నంది విగ్రహంపై హీరో మహేష్ బాబుని కూర్చోబెట్టడంపై కేసు నమోదైంది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794